# కర్నూలు | నంద్యాల వార్త

21 సెప్టెంబర్ , 2023 గురువారం పేజీలు 4


## ప్రజాసమస్యలు సత్వరమే పరిష్కరించాలి..!

- స్పందనలో 101 అర్జీలు : జిల్లా కలెక్టరు

**బండిఆత్మకూరు,సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు ప్రజా సమస్యలకు సంబంధించిన వివిధ రకాల ఫిర్యాదులు వసుతన్నాయని మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి ప్రజా సమస్యలను సత్వరమేపరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టరుతో పాటు జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్యాలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రెవిన్యూ సర్వీసులకు సంబంధించిన అనేక సమస్యలు వస్తున్నప్పటికి అనేక సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. మండలస్థాయి సిబ్బంది, సచివాలయ సిబ్బంది సమన్వయంతో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. స్పందనలో 100కు పైగా ప్రజల నుంచి ఆర్జీలు వచ్చాయని అధికారులు సక్రమంగా పనిచేస్తే ఇన్ని అర్జీలు వచే ్చవి కావన్నారు. సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి సమావేశానికి వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కరించాలని అదేశించారు. ప్రతి సచివాలయంలో స్పందన సంబంధించి మూడు రిజిష్టర్‌లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రతిసమస్యకు సంబంధిత అధికారులు పలు కారణాలు చెప్పడం వల్ల అధికారులపై కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. కిందిస్థాయి సిబ్బందితో అధికారులు సమన్వయం చేసుకొని సమస్య పరిష్కరించే దిశగా పనిచేయాలని అదేశించారు. అనంతరం స్పందన అర్జీల్లో ఈర న్నపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ వైన్‌షాపును బస్టాండ్, ఇళ్ళ మధ్యలో ఉండడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని స్కూల్‌కు వెళ్లె విదా ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు. మద్యం దుకాణాన్ని వేరోచోటికి మార్చాలని గ్రామానికి చెందిన పిట్టం నాగవర్ధన్‌రెడ్డి, మరికొంత మంది ప్రజలు అర్జీ ఇచ్చారు. పెద్దదేవులాపురం గ్రామానికి చెందిన మల్లిరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి సర్వేనం.47లోని విస్తీర్ణం 3.89 ఎకరాలు ఉందని ఆ సర్వే నం. నందు 67 సెంట్లు నాకు పెద్దల ద్వారా సంక్రమించిందని ఆ పొలాన్ని నా కుమారుడు మల్లిరెడ్డి కృష్ణారెడ్డికి దానవిక్రయం చేశానని తద్వారా ఖాతానం .1062 అన్‌లైన్ మరియు పాస్‌పుస్తకం మంజూరు చేశారు. కొంతకాలం తరువాత 1062 ఖాతానం. రద్దుచేశారని తిరిగి అన్‌లైన్ ఎక్కించాలని పాస్‌బుక్కు ఇప్పించాలని కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.



## పేకాటా అడిన ఉద్యోగులపై..
## శాఖ పరమైన చర్యలు..!

శ్రీశైలక్షేత్రంలో పేకాటా అడిన 5 మంది హోంగార్డులు,1 పోలిస్ కానిస్టేబులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని శ్రీశైల మండలం సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ఎం.దివకర్‌రెడ్డి, ఒకటవ పట్టణ సబ్‌ఇన్స్‌పేక్టర్ లక్ష్మణ్‌రావు ఇరువురు అదికారులు సంయుక్తంగా బుదువారం నాడు శ్రీశైలం ఒకటవ పట్టణ రక్షబట నిలయంలో విలేఖర్ల సమావేశంలో వేల్లడిపరిచారు

**శ్రీశైలంప్రాజేక్టు, సేప్టెంబర్20,ప్రభాతవార్త**

సిఐ దివాకర్‌రెడ్డి మాట్లడుతూ శ్రీశైలంలో ఇండియన్ అయిల్ పెట్రోల్ బంకు సమీపంలో హోంగార్డులు బసచేసే బ్రామరి హల్ నందు సోమవారంనాడు 5 మంది హోంగార్డులు,1పోలిస్ కానిస్టేబుల్ పెకాట అడుతుండగా సహచరులైన వారు విడియే తీయడంతో అది కాస్త వైరల్ కావడంతో వెంటనే సమాచారం ఉన్నాతాదికారులకు తెలపడంతో వారు శాఖపరమైన చర ్యలను గైకోనమని అదేశాలు ఇవ్వడంతో చర్యలు తీసుకోవడం జరిగింద సిఐ దివాకర్‌రెడ్డి చెప్పారు. చర్యలు తీసుకున్న వారిలో హరిగాంధీ, జి.రామయ్యా, సత్యమయ్యా,రామలింగేశ్వర్‌రెడ్డి,కె.రమేష్ కుమార్,పోలిస్ కానిస్టేబుల్ హరిప్రసాద్ వీరిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.అదే విధంగా ఇటువంటి చర్యలకు క్షేత్రంలో ఎవరైన పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని చెప్పారు.



## గంగమ్మ ఒడికి...
## గణనాధుడు..!

**ఎమ్మిగనూరు,సెప్టెంబర్20 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు బుదువారం జరుపుకోన్నారు. పట్టణంలో నాలుగురోజుల వేడుకలును కోంతమంది మూడురోజులకు నిమజ్జనం చేశారు. శివసర్కిల్, అదేవిధంగా ప్రదాన ప్రాంతల్లో ప్రత్యేకంగా బాణాసంచాలతో అకర్షణీయంగా వేడుకలు నిర్వహించుకోన్నారు. ఉదయం నుండి వినాయక మండపాల దగ్గర ప్రత్యేక పూజలు చేసి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రామాలను ఏర ్పటుచేసుకోన్నారు. పిస్ కమిటిలో నిర్ణయించ ్కోన్న విదానాలు భట్టి 5రోజులు వేడుకలు జరుపుకోవాలని వినాయక మండలి వారు కోరగా అధికారలు నాలుగురోజులు కేటాయిచడం ద్వారా కోంతమంది మూడురోజులకు నిమజ్జనాని పూర్తి చేసుకోన్నారు. ప్రత్యేకంగా చోప్పుకోనే ప్రాంతల వారు గురువారం నిమజ్జనాని పూర్తి చేస్తమని అధికారులుకు తెలిపారు. ముఖ్యంగా ఎల్ఎల్‌సి కాలువ నందు సిబ్బంది కోరత ఉన్న మునిసిపల్ అధికారులు క్రేన్లను ఏర్పటు చేయకపోవడంతో పేద్ద వినాయక విగ్రాహాలను భక్తులు కాలువలో వదలడానికి చాలా అవస్థలు పడ్డారు కనీసం నాల్గోరోజు అయినా ఏర్పటుచేయాలని భక్తులు కోరుతున్నారు.





కలెక్టరేట్ ఆవరణలో గణనాయకుడికి విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన జేసీ నారపు రెడ్డి మౌర్య

## ఘనంగా శ్రీ వినాయక నిమజ్జనం..!

- వేడుకలను తిలకించేందుకు తరలొచ్చిన జనం

**కోడుమూరు,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** స్థానిక వీరశైవ లింగాయుతుల దేవస్థానం నుంచి ఈ నిమజ్జనం కార్యక్రమాలను కోడుమూరు ఎస్సై ఎ.పి శ్రీనివాసులు ప్రారంభించారు. పట్టణంలో పలు చోట్ల ఆశీనులైన శ్రీ వినాయక విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా వినాయక విగ్రహాలను భారీ వూరేగింపు నిర్వహిస్తూ వినాయక ఘాట్ వరకు భక్తులు బాణ సంచాలు పేలుస్తూ,డప్పువాయిద్యాలు వాయించుకుంటూ ఎంతో ఆనందోత్స వాలతో సంబారాలు చేసుకుంటూ నిమ్మజ్జ నం దగ్గరకు చేరుకున్నారు. జై.. గణేష్ ... జై.జై.గణేష అంటూ భక్తులు అంతా పురవీధులను మారు మ్రోగించారు. ఈ వేడుకలను తిలకించేందుకు పట్టణ పురవీధులు,ప్రధాన రహదారలు జనసందోహాలతో నిండిపోయ్యాయి. వినాయక ఘాట్‌కు వచ్చే విగ్రహాలను భక్త కమిటి వారు క్రేన్‌తో ఒక్కొక్కటిగా నిమ్మజ్జనం చేశారు. ఈ వేడుకల్లో గణేష్ ఉత్స వ కమిటి సభ్యులు నర్రా నాగేశ్వరరావు, కట్టెలశ్రీను,ఎస్.జి దామోదర్, శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, సూర్యారెడ్డిలతో పాటు అన్ని వర్గాల ప్రజలంతా పాల్గొని గణేష ఉత్స వాలను ఉల్లాసంగా ఉత్సా హంగా నిమజ్జనోత్స వాలను జరుపుకున్నారు.





కోడుమూరులో గత మూడు రోజుల పాటు సాగిన శ్రీ వినాయక చవితి వేడుకలు బుధవారం నాడు నిర్వహించిన నిమజ్జనంతో ఘనంగా ముగిసాయి. కోడుమూరు పట్టణ శివారు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక ఘాట దగ్గర స్థానిక గణేష్ ఉత్సవ కమిటి నిమజ్జనం కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. పట్టణంలో దాదాపు వందకు పైగా శ్రీ వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. నిమజ్జనం కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు స్థానిక పోలీసులు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## సాహిత్యానికి సన్నిహితుడు..
## గురుజాడ..!

- అభ్యుదయ పితామహుడు.. కవిశేఖరుడు
- గురుజాడ జ్ఞాపకం..కన్యాశుల్కం..
- నేడు గురజాడ అప్పారావు 163వ జయంతి



దేశమును ప్రేమించుమన్నా.. మంచి అన్నది పెంచుమన్నా.. ఒట్టి మాటలు కట్టిపెట్టవోయ్..గట్టిమేల్ తలపెట్టవోయ్" అంటూ ఎలుగెత్తి పాడినా..పూర్ణమ్మను పుత్తడి బొమ్మగా తయారు చేసిన అది ఒక్క గురజాడకే సాధ్యం..“మంచికో..చెడుకో గానీ ‘గురజాడ’ అంటే ‘కన్యాశుల్కం’ నాటకమేనన్న అవగాహన ఒకటి తెలుగు సాహిత్యలో బాగా వ్యాపించింది..నాటి దురాచారాలపై అడుగు వేసి సాహిత్య పరంగా చైతన్యం చేసిన మహావ్యక్తి గురజాడ..

2లో

**కోసిగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

గురజాడ అప్పారావు ఒక ప్రముఖ తెలుగు రచయిత ఆయన చేసిన చాలా రచనలు ప్రఖ్యాతి చెందాయి తన రచనల ద్వారా సమాజంలో ఉన్న సమస్య అయిన కన్యాశుల్కంపై మార్పు కోసం ప్రయత్నించారు.. వీరు చేసిన కన్యాశుల్కం నాటకం కూడా ప్రజల మన్నన పొందింది”..

గురజాడ అప్పారావు గురించి వినని వారుండరు..

**గురజాడ జ్ఞాపకం-కన్యాశుల్కం:** గురజాడ రచించిన “కన్యాశుల్కం” ను సమీక్షించే స్థాయి ఏ మాత్రం లేదని తెలిసినా తెలుగు భాష మీద మమకారంతో గురజాడ వారి గొప్పతనాన్ని తెలియజేయడమే..

కన్యాశుల్కం పుస్తకం యొక్క భౌతిక లక్షణాలు:- సహజంగా ఏ గ్రంథానికైన ఆ గ్రంథంలోని నాయికా నాయకులు లేదా ముఖ్యమైన ఘట్టం ముఖాచిత్రంగా ఉండటం సహజం.. కానీ గురజాడ వారి కన్యాశుల్కం పుస్తకంపై గురజాడ వారి ముఖచిత్రం ఉండటం విశేషం.. కన్యాశుల్కం నాటకంలోని ప్రతి పాత్ర ఆలచనల్లో గురజాడ వారి స్వగతం ఉంది.. అందుకే ఈ ముఖచిత్రం..

**జీవిత విశేషాలు:** గురజాడ అప్పారావు 1861 సెప్టెంబరు 21న విశాఖ జిల్లాలో జన్మించారు.. కన్యాశుల్కం, కొండ బొట్టియం, బిల్వాహణీయం, ముత్యాల సరాలు వంటి నాటకాలు..దిద్దుబాటు, మీ పరేంటి వంటి కథలతో పాటు దేవుళ్లారా మీ పేరేంటి వంటి కథానికను కూడా రచించడం జరిగింది.. ఇక కన్యాశుల ్కం కు ముందు మాట మహాకవి శ్రీశ్రీతో పాటు గుడిపాటి చలం అందించడం జరిగింది.. శ్రీశ్రీ మాటల్లో చెప్పాలంటే గురజాడ యుగకర్త..

**పుస్తకం యొక్క ప్రాముఖ్యత:** మొదటి ప్రపంచ యుద్ధం ముగిసాక మొత్తం ప్రపంచ జీవన చిత్రం తీవ్రమైన మార్పులకు దారి తీసింది.. వలస పాలన లోని దేశాలు మానవజాతి మీద, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక ప్రభావాలు మనుషుల ఆలో చనా సరళి సక్రమంగా పరిణామం చెందుతున్న కాలం..

## రేపటి నుండి వైసీపీకి బొమ్మ.. ఐ మ్యాక్స్‌లో చూపిస్తాం



**కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** చేయని తప్పుకు అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాజీ ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎలా అరెస్టుచేశారో యావత్ ప్రజానీకానికి తెలుసు.జోగి మీరు 70ఎంఎంలో చూపిస్తే మేం ఐ మ్యాక్స్‌లో చూపిస్తా ్తం. ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి అవినీతి కేసుల్లో 16 నెలలు ఉన్నది రాష్ట్ర ప్రజల నిత్యావసర సరుకులపై పెంచిన ధరల గురించి బొమ ్మను ఐ మ్యాక్ ్స లో చూపిస్తామని పేర్కొన్నారు. బుధవారం జిల్లా టిడిపి కార్యాలయంలో శాసన సభ్యులు, మండలి సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు బిటి నాయుడు ప్రధానంగా ఉభయ సభల్లో తెలుగు దేశం అనుసరించాల్సి న వ్యూహం గురించి చర్చించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి సభలో అనుసరించాల్సి న విధానం గురించి అధికార పక్షం వారిని ఏవిధంగా ఎదుర్కొవాలన్న అంశంపై చర్చించారు. అనంతరం బిటి నాయుడు విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి జోగి రమేష్ తెలుగుదేశం ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు రేపటి నుండి 70 ఎంఎంలో చూపిస్తామన్నారు. అయ్య జోగిరమేష్ మీ నాయకుడు చేయని తప్పులకు అధికారం అడ్డం పెట్టుకొని మా నాయకున్ని ఎలా అక్రమంగా అరెస్టు చేయించారో యావత్ ప్రజానీకానికి తెలుసన్నారు. మీ పార్టీ నాయకుడి అవినీతి అక్రమాల గురించి, మీ నాయకుని యొక్క దోపిడి గురించి ప్రజలకు అర్థమయ్యేవిధంగా వివరించి సభలో మీకు ఐ మ్యాక్స్‌లో చూపిస్తామని తెలిపారు. జిల్లాలో టిడిపి హయాంలో చెరువులకు నీళ్ల మళ్లించేందుకు 2018 రూ.33 కోట్లు, 2019లో 22.43 కోట్లు ఖర్చుచేశామని, రెండు సంవత ్సరాల్లో 56.36 కోట్ల రూపాయలు ఖర్చుచేసి కేటాయించిన నిధులలో వన్ టై పోర్ట్ నిధులు తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చుచేసి 80 శాతం వరకు పనులు చేయడం జరిగిందని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. నీటి ప్రాజెక్టులపై ఏమాత్రం అవగాహన లేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో కోడుమూరు ఇంచార్జ్ అకేపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శులు పిజి నరసింహులు యాదవ్, పార్టీ నాయకులు లక్కసారం లక్ష్మీరెడ్డి, సత్రం రామకృష్ణుడు, ఎవైఎన్ బాలబురాజ్, సిబి అదితా ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 11 గంటలైనా తెరుచుకోని..
## సచివాలయ తలుపులు..!

- ఉద్యోగులకోసం ప్రజలు పడిగాపులు
- ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్న ఉద్యోగులు
- పట్టించుకునే నాధుడే లేడని గ్రామస్తుల ఆగ్రహం

**పెద్దకడబూరు,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించి ప్రజలకు వేగంగా ప్రభుత్వ సేవలను అందించాలనే సదుద్దేశంతో వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ అక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల తీరుతో ప్రజల్లో వ్యవస్థపై నమ్మకం పోతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇష్టానుసారంగా ఎప్పుడుపడితే అప్పుడు విధులకు హాజరవుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని పనులకోసం ఒకటికి పదిసార్లు సచివాలయాల చుట్టూ తిరగాలి ్స వస్తోందని ఈ వ్యవస్థను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో సచివాలయం-1 సిబ్బంది 11 గంటలైనా సచివాలయానికి రాకపోవడంతో పనులు చేసుకోవడానికివచ్చిన ప్రజలు మెట్లపై కూర్చుని సిబ్బందికోసం పడిగాపులు కాశారు.తీరా అందులో విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి 11:10 గం.లకు వచ్చి సచివాలయ తలుపులు తీశారు దీంతో అక్కడికి వచ్చిన ప్రజలు సిబ్బందిని ప్రశ్నిస్తే తమ పనులు కావని గ్రహించి సచివాలయంలోకి వెళ్ళారు.రోజుకు ఒకరొద్దరు ఉద్యోగులు కనిపిస్తున్నారని మిగిలిన సిబ్బంది ఏమయ్యారో అని గ్రామస్తులు వాపోయారు. పనులు నిమత్తం సచివాలయానికి వెళితే కనీసం పట్టించుకోవడం లేదని సెల్‌ఫోన్‌లతో కాలాయాపన చేస్తున్నారని ఒకటికి రెండుసార్లు బ్రతిమాలి పనులు చేసుకోవాలి ్సన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు కానివారు ఉద్యోగులను నిలదీస్తే మీ వాలంటీర్లకు చెపి ్పనాము అక్కడే చూసుకోండంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను నమ్ముకొని అన్ని పనులు సకాలంలో జరగుతున్నాయని భావిస్తుంటే చాలా గ్రామాల్లో మాత్రం అందుకు భిన్నంగా ఉందని ఇలా అయితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందరన్నారు.ప్రజలు ఇబ ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఉన్నతాధికారులు సచివాలయాల తనిఖీచేపట్టి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆత్మ విశ్వాసంతో అభివృద్ధి..!

: గురుకుల కళాశాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన



**కర్నూలు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ఆత్మ విశ్వాసం అభివృద్ధికి సోపానమని, దృఢ సంకల్పం ఉంటే లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. కల్లూరు మండలం చిన్న టేకూరు లోనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటి నీట్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది, మెడిసిన్, ఐఐటి, ఐఐఐటి, ఎన్ ఐ టి, సెంట్రల్ యూనివర్సిటీ లకు ఎంపికైన 52 మంది విద్యార్థులను బుధవారం కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న టేకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటి నీట్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది, మెడిసిన్, ఐఐటి, ఐఐఐటి, ఎన్ ఐ టి, సెంట్రల్ యూనివర్సిటీ లకు 52 మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయం అని పేర్కొన్నారు.. మెడిసిన్ కు సంబంధించి 40 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా ,ఇందులో 20 మంది మెడిసిన్ కు, 54 మంది విద్యార్థులకు గాను 32 మందికి ట్రిపుల్ ఐటీ ,ఐఐటి, ఎన్ఐటి, సెంట్రల్ యూనివర్సిటీ కి 32 మంది విద్యార్థులు ఎంపిక కావడం చాలా గొప్ప విషయమని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు.. ఇదే అత్మ విశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించే దిశగా దృఢ సంకల్పం తో ముందడుగు వేయాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్స హించారు. ఏ.పి.సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల సంస్థల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలు కింద చిన్న టేకూరు గురుకుల కళాశాల విద్యార్థి రూ.50 వేలు నగదు పురస్కారం అందుకున్నట్లు కలెక్టర్ కు వివరించారు. కర్నూలు జిల్లాలో ఎనిమిది గురుకుల కళాశాలలు ఉన్నాయని, ఇందులో మూడు బాలురకు సంబంధించినవి కాగా, ఐదు కళాశాలలు బాలికలకు సంబంధించినవని, అన్ని కళాశాలల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందని ఆమె కలెక్టర్కు వివరించారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ఐఐటి నీట్ అకాడమీ ప్రిన్సిపల్ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## శివారు కాలనీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** నగర శివారులోని నూతనంగా ఏర్పడిన కాలనీల అభివృద్ధికి ప్రతే ్యక చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు అన్నారు. బుధవారం 20వ వార్డులో అరుంధతి నగర్, బద్రీనాథ్ కాలనీల్లో రూ.70 లక్షలతో మెటల్‌రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలతో ధనలక్ష్మీనగర్, పార్కు అభివృద్ధి చేయడానికి మేయర్, ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈసందర ్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం మాదిరి కమిషన్ల కోసం ఎక్కడా కూడ నాసిరకం పనులు చేయడం లేదన్నారు. నగరంపై ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రతే ్యక అభిమానాన్ని చూపిస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిలో కూడ రాష్ట్రం దూసుకుపోతుందన్నారు. పనులు నాణ్యతతో చేపడుతున్నామని గత ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దోచుకున్న వారందరిలో బాబుకు పట్టిన గతే పడుతుందేమో అనే భయం నెలకొందన్నారు. కల్లూరు అర్బన్ వార్డులో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు లక్ష్మీరెడ్డి, వైజ అరుణ, లక్ష్మీకాంతరెడ్డి,సుదర్శన్‌రెడ్డి, ఎస్ఈ పివి శేషసాయి, డిఈఈ రవిప్రకాష్‌నాయుడు, ఎఈ జనార్ధన్, నాయకులు గోపాల్‌రెడ్డి,శ్రీదర్‌రెడ్డి, భీమేశ్వర్‌రెడ్డి, శ్రీను, ఎస్‌కే యూనుస్,చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య..!

**నందవరం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో చోటుచేసుకుంది. నందవరం ఎస్ఐ తిమ్మయ్య తెలిపిన వివరాల మేరకు కనకవీడు గ్రామంలో అరెకంటి లింగన్న తండ్రి పోతప్ప (64)అప్పుల బాధ తాళలేక మంగళవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒకటిన్నర ఎకరాల్లో గత మూడు సంవత ్సరాల నుంచి పంటలకు సరైన దిగుబడి రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. తాను సాగుచేసిన పంటలకు పెట్టుబడులు రాక రూ.5 లక్షల అప్పుతో దిక్కుతోచనిస్థితిలో ఇంటివద్దే క్రిమిసంహారక మందు తాగాడు. దీంతో బంధువులు ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో దారి మధ్యలోనే మృతిచెందినట్లు వైదు ్యలు ధృవీకరించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు భార్య ఎలిశమ్మ, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక ్కును కోల్పోయామని ప్రభుత్వం తమను అదుకోవాలని కుటుంబసభ్యులు, బంధువులు, రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.



## చంద్రన్న కోసం...
## అలుపెరగని పోరాటం...!

: అన్ని మండలాలో బాబుకు మద్దతుగా దీక్షలు

: నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరులో భారీ స్థాయిలో కొనసాగుతున్న దీక్షలు

: టిడిపి క్యాడర్‌లో జోష్ నింపుతున్న మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా

2లో



# సాహిత్యానికి సన్నిహితుడు.. గురుజాడ..!

**(తరువాయి)** పాత విలువలకు, కొత్త విలువలకు మధ్య సంఘర్షణ .. ఇదే సంఘర్షణ ప్రతి సమాజంలోను జరుగుతున్న సందర్భం.. కొత్త విలువలు పాత విలువల్ని ప్రశ్నిస్తున్న తీరే కన్యాశుల్కం కథావస్తువు.. ఈ నాటకంలోని పాత్రలు అన్నీ సజీవమై మన మనుష్యుల్ని సృశిస్తాయి.. కారణం నాటకంలోని పాత్రలు సమాజాన్ని ప్రతిబింబించడమే.. ఏ సమాజంలో నైనా తన ఎదుగుదలకు అడ్డంకి శక్తులు వర్ధిల్లుతున్నప్పుడు, ఆ శక్తుల్ని ప్రశ్నించే శక్తులు కూడా అదే సమాజ గర్భంలో ఉంటాయి..

**నాటకంలో పాత్రలు:** లుబ్ధావధాన్లు, అగ్నిహోత్రవధాన్లు, కరటకశాస్త్రి, రామప్ప పంతులు, బుచ్చమ్మ, మధురవాణి, గిరీశం..ఇవి నాటకంలోని ప్రధాన పాత్రలు.. ఇక నాటకం గురించి..తల్లిదండ్రులు డబ్బుకు ఆశపడి అంటే కేవలం వేయి రూపాయలకు ముక్కుపచ్చలారని పదేళ్ల పసి అమ్మాయిని పండు ముదుసలి కిచ్చి సొమ్ము చేసుకునే అమానవీ సమాజ స్థితిలో ముడి పెట్టబోతుంటే పసి పిల్లల చిరు హృదయాలు వారి జీవితాలు ఎంత ఊరుసుమంటాయో, వారి ఘోష మన కళ్లకు కట్టినట్లు కన్యాశుల్కం నాటకంలో చూస్తాం.. మనసున్న హృదయాలను కలచి వేస్తుంది.. ఇందుకు సజీవ సాక్షమే బుచ్చమ్మ..

పాత సంస్కృతికి ప్రతినిధియైన అగ్నిహోత్రవధాన్లు మూర్ఖత్వంతో మొదటి కూతురుకు బుచ్చమ్మ పిన్న వయస్సులోనే విధవై ఇంట్లో కూర్చుంటుంది.. అయినా రెండో కూతురు సుబ్బమ్మను అరవై ఏళ్ల లుబ్ధావధాన్లుకు రూ.1800లకు అమ్మదానికి సిద్ధపడ్డ చాదస్తపు మనిషి .. అడ్డు చెప్పి కరటక శాస్త్రిని "తాంబూలం ఇచ్చేశాను..తన్నుకు చావండి" అంటాడు.. ..

**గిరీశం:** కన్యాశుల్కం నాటకంలో అతి ముఖ్యమైన పాత్ర.. సమాజంలో ఎదుగుతున్న మధ్య తరగతి వర్గపు ప్రతినిధిఉ 1897లో గురజాడ సృష్టించిన గిరీశం పాత్ర నేటికి మన సమాజంలో ఎందరో గిరీశాలు మన చుట్టూ ఉన్నారని గుర్తు చేస్తున్నది.. ఏ పని పాటలేని గిరీశం ఎదుటివాళ్లలో అజ్ఞానాన్ని ఆసరా చేసుకుని బతికేయడమే జీవిత ధ్యేయం.. అవసరానికి ఏ విలువనైన తనకనుకూలంగా మార్చుకునే ఓర్పు, నేర్పూ రెండు కలిగి ఉన్న పచ్చి అవకాశ వాద వైఖరిని ప్రతిబింబించే పాత్ర ఇది..

గిరీశం నైజం ఏమిటో ప్రథమాంకం ప్రవేశంలోనే గురజాడ గిరీశం చేత ఎలా చ ఎప్పించాడంటే "ఉదయం కథ ఆలోచిస్తే యిటుపైన తిండి పెట్టెటట్టు కానరాదు" ఈ ఊరిలో మన పప్పులుడకవు ఎటుచూసిన బాకీలే తెంకు పంతులు గారి కోడలికి లవ్ లెటర్ రాసినంతుకు ఎప్పుడో ఒకప్పుడు సమయం కనిపెటి దేహశుద్ధి చేస్తారు.. శీఘ్రంగా బిచానా ఎత్తివేయ్యడమే బుద్ధికి లక్షణం కానీ మధురవాణిని వదలడమంటే ఏమో మనస్కరించడకుండా ఉన్నది..

ఇక మనవాళ్లు ఒట్టి వెధవాలులోయ్ అంటాడు శిష్యుడు.. వెంకటేష్‌తో ఇంగ్లీషు పద్యం అంటే ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్ అనే గేయాన్ని చదివి అగ్నిహోత్రావధాన్ల అజ్ఞానాన్ని సొమ్ము చేసుకుంటాడు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో, ఎన్నెన్నో గిరీశం నోటి నుండి రాలిపడే వ్యంగాస్రాలు.. వ్యంగం నవ్వు తెప్పిస్తుంది. ఆలచింపచేస్తుంది.. అయితే సంస్కరణాభిలాష కనిపిస్తుంది..

మధురవాణి ఓ విలక్షణమైన పాత్ర. వేశ్య అనగానే అంతచులకలనా పంతులతుగారు.. సానిదానికి మాత్రం నీతి ఉండోద్దా అని ప్రశ్నిస్తుంది మధురవాణి. ఈ నాటకంలో మధురవాణి ఎంతో సామాజిక అవగాహన ఉన్న పాత్ర ఇలా చెప్పుకుంటూ పోతే ఈ నాటకంలోని పాత్రలు, వాటి ప్రత్యేతలు మనకు కనిపిస్తాయి..

విచారించ దగ్గ విషయమేమిటంటే, తమిళులు జాతీయ కవిగా సుబ్రమణ్యం భారతి, మళయాళులు వల్లథోవ్, వంగదేశస్థులు రవీంద్రనాథ్ ఠాకూర్‌లు ఉన్నారు.. తెలుగులో మాత్రం జాతీయ కవులు విషయంలో తెలుగు వారు ఏకాభిప్రాయానికి రాలేక పోయారు..

భారతదేశం మొత్తంగా కవులను హెచ్చుగా ఆరాధించేది తెలుగు వారే.. అయినప్పటికీ రాజకీయాల వలనే సాహిత్యంలో కూడా మనకు బహు నాయకత్వం తప్పలేదు..

గురజాడ ఆధిక్యానికి కారణం.. సర్వజనీనత, తక్కిన వాళ్లంత ఆంధ్రరాష్ట్రంలో యోధాను యోధులైతే ఒక్క గురజాడ మాత్రం ప్రపంచంలో ఎప్పటి ప్రామాన్యులైన విలువగల సార్వజనీనత సాధించిన వారు.. ప్రాచీన కవులలో వేమన ఉండగ మళ్లీ ఈనాడు గురజాడ.. అందుకే ఆధునిక దురాచారాల నిర్మూలనకు అడుగు జాడ.. మన గురజాడ..

## మండలంలో ఘనంగా గణనాథుని నిమజ్జనం

- ఎంబాయిలో గణనాథుని లడ్డూ రూ.లక్ష



**బేతంచెర్ల, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 18న కొలువైన గణనాథులను మంగళవాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య బుధవారం గణనాథుల నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో కొలువైన గణనాథుడి చేతిలో ఉంచిన లడ్డూ వేలంపాటలో లక్ష రూపాయలకు గ్రామానికి చెందిన ఆల మల్లేశ్వరప్ప దక్కించుకున్నారు. అదే గ్రామానికి చెందిన పెద్ద సిద్దయ్య కలశం టెంకాయను రూ.25వేలకు దక్కించుకున్నారు. అలాగే రంగాపురం, సిమెంట్‌నగర్‌తోపాటు వివిధ గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమం ఆయా గ్రామాల భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు.

## ఆనందోత్సవాల మధ్య వినాయకుడి నిమజ్జన వేడుకలు



**ఉయ్యాలవాడ, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్‌పాంపల్లె, ఉయా ్యలవాడ, మయలూరు, రూపనగుడి గ్రామాల్లో బుధవారం సాయంకాలం గణనాథులను ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో మహిళలు, యువకులు, చిన్న పెద్ద తేడా లేకుండా పాల్గొని రంగులు జల్లుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిమజ్జన వేడుకల్లో ఉండగా అటుగా వచ్చిన అంబులెన్స్‌కు దారి ఇవ్వాలని యువనాయకుడు సిద్దార్థ రెడ్డి చెప్పడంతో ఆయన మాటకు గ్రామస్తులు విని అంబులెన్స్‌కు దారి ఇచ్చి అది వెళ్లగా మళ్లీ ఆనందంగా పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా పండుగా జరిగిందని యువకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, వర్ర శివారెడ్డి, భార్గవ్, మనోహర్, నగిరి హరి, సురేం ద్ర, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు



**గోనెగండ్ల సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు, యువకులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. బుధవారం సాయంత్రం నుంచి నిమజ్జనం కోసం వినాయక విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్యస్వామి పావురాలను ఎగుర వేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు వినాయక మండలపాల దగ్గర స్వామి వారి ప్రసాదంను వేలం పాట నిర్వహించారు. అనంతరం పలు వీదుల్లో ఏర్పాటు చేసుకున్న విగ్రహాలను ఆటో, ట్రాక్టర్‌లలో పురవీదులగుండా ఊరేగించారు. గణపతి బప్పా మోరియా అంటు నినాదాలు చేస్తు ఊరేగించారు. గాజులదిన్నె ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు. నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీచ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించినట్లు ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు



**కొత్తపల్లి, సెప్టెంబర్20, ప్రభాతవార్త ;** మండలంలోని అయాగ్రామలలో వినాయక నిమజ్జనం బుధవారం ఘనంగా నిర్వహించారు. వినాయకచవితి పండగరోజు నుంచి మూడురోజుల పాటు మండలంలో విగ్రహలు ఏర్పాట్లు చేసి ఈ మూడు రోజులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని కొత్తపల్లి లో బుధవారం వినాయకుని నిమజ్జనం కన్నులపండగగా జరిగింది. వీధుల వెంట వినాయకుడిని ఉరేగించి కొత్తపల్లి చేరువులో నిమజ్జనం చేశారు.

## వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు



**పాములపాడు రూరల్, సెప్టెంబరు20, ప్రభాతవార్త :** మండల పరిధిలో గణేష్ నిమజ్జన వేడుకలు బుధవారం వైభవంగా జరిగింది. ఎర్రగూడూరు గ్రామం వద్ద ఎంపిడివో గోపికృష్ణ, తహసిల్దార్ రత్నరాధిక, ఎస్ఐ ఓబులేసు గణేష్ నిమజ్జన వేడులకను ప్రారంభించారు. ఎర్రగూడూరు గ్రామం వద్ద శ్రీశైలం కుడి ప్రధాన కాల్వ వద్ద ఆత్మకూరు పట్టణం నుంచి వచ్చిన వినాయక విగ్రహలను నిమజ్జనం చేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గణేష్ నిమజ్జన వేడుకలు మేళతాళతో కోలాహలంగా జరిగాయి.

## జై బోలో గణేష్ మహారాజ్‌కి జై...

- ఘనంగా ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలు
- ఎల్లెల్సీ కాలువలో గణనాథుల నిమజ్జనం



**కౌతాళం, సెప్టెంబర్20, ప్రభాతవార్త ;** జై బోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ యువకులు, పెద్దలు, చిన్నారులు ఆనందోత్సవాల మధ్య చిందులు వేస్తూ గణనాథులను నిమజ్జనానికి తరలించారు. మండలకేంద్రమైన కౌతాళంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన వినాయకులకు మూడు రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహించారు. మండలంలో గణనాథులను వాహనాల్లో దగ్గరలోని ఎల్లెల్సీ కాలువ, బావులు, చెరువుల వద్దకు తరలించి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌతాళం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**- నిమజ్జనోత్సవంలో పాల్గొన్న రాజకీయ నాయకులు :** మండల వైఎస్సార్సీపీ నాయకులు ప్రహ్లాద ఆచారి, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, సర్పంచ్ పాల్‌దినకర్, ఉన్నత పాఠశాల చైర్మన్ వడ్డేరాముడు, టీడీపీ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, బీజేపీ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు మారుతిమోహన్, చంద్ర, బీజేపీ మండలాధ్యక్షుడు నభి, రామచంద్ర తదితరులు నిమజ్జనోత్సవంలో పాల్గొని గణనాథులకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మండల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మారుతిమోహన్ అధ్యక్షతన ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనంకు గణనాథులను తరలించారు. దర్గా నుంచి ప్రారంభమై బిస్మిల్లా సర్కిల్, పాత బస్టాండు, బుడ్డప్ప సర్కిల్ నుంచి భారీ ఊరేగింపుతో కదిలిన లంబోదరులు వేలాది మంది భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భారీగా ఊరేగింపుగా బయలుదేరి రాత్రి కేసీ కెనాల్‌లో గణనాథులను నిమజ్జనం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

- మదీనా మసీదు వద్ద ఆవాజ్‌కమిటీ ఆధ్వర్యంలో...: ముస్లీం సోదరులు కాజా, దూద్‌బాషా, ఇషాక్, వలీబాషా, సత్తారంబాషా చల్లటి మజ్జిగ, నీళ్ల ప్యాకెట్లు అందజేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు మారుతిమోహన్ మాట్లాడుతూ మన భారతదేశంలో కుల మతాలకు అన్ని పనులు ప్రతిఒక్కరు కలిసి చేసుకోవాలని ఆ ఆచారం కౌతాళం నుంచి పునాది కావాలన్నారు. అందరికీ శుభం కలగాలని దేవుడిని ప్రార్థించారు. ఎల్లెల్సీ కాలువలో నిమజ్జనం జరిగే దగ్గర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆదోని ట్రాఫిక్ సీఐ, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## చంద్రన్న కోసం... అలుపెరగని పోరాటం...!

**ఆత్మకూరు సెప్టెంబర్20, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులను ఖండిస్తూ.. చంద్రన్న కోసం.. బుడ్డా రాజన్న అలుపెరగని పోరాటంను నియోజకవర్గంలో కొనసాగిస్తున్నారు. అన్ని మండలాలలో బాబుకు మద్దతుగా రిలే నిరహారదీక్షలను కొనసాగిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఆత్మకూరు పట్టణంలో భారీ ఎత్తున్న దీక్షలకు నాయకులు, కార్యకర్తలు, ప్రభాభిమానులు పెద్దఎత్తున్న హాజరవుతున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వివిధ రూపాలలో ప్రజలోకి తీసుకెళ్తూ టిడిపి క్యాడర్‌ను రోజు రోజుకు భారీ స్థాయిలో పెంచుతున్నారు. చంద్రబాబుకు తోడుగా మేము సహితం అంటూ ప్రజలు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నడం విశేషం. మరో వైపు ప్రతి నెలలో పార్టీ కోసం పనిచేసే నేతల వివరాలు ఎలా ఉన్నాయంటూ టిడిపి రాష్ట్ర అధిష్టానం గత మూడు రోజుల క్రితం జరిపిన సర్వేలో నంద్యాల జిల్లాలో మొదటి స్థానంలో మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి నిలిచారని చెప్పవచ్చు. నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు నాయకులను, కార్యకర్తలను టిడిపి క్యాడర్‌ను, అభిమానులను చైతన్యం చేస్తూ టిడిపి అభ్యున్నతికి పాటుపడే విదంగా కృషి చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన మహిళల దీక్షలో సున్నిపెంట, శ్రీశైలం, ఆత్మకూరు, గ్రామీణ ప్రాంతాల మహిళలు పెద్దఎత్తున్న పాల్గొని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నిరసన వ్యక్తం చేశారు. మరో వైపు నియోజకవర్గంలో అంతర్మదనంలో మహిళలు టిడిపి వైపు మొగ్గుచూపడంతో అధికార వైసిపి నేతలకు నోట్లో మాటరావడం లేకపోయింది. నియోజకవర్గంలో పుంజుకుంటున్న టిడిపి పార్టీని ఈసారి జరగబోయో ఎన్నికలో శ్రీశైలం గడ్డపై పసుపు రంగు తెలుగుదేశం జెండా ఎగరవేయడం కాయమంటున్న రాజకీయ విశ్లేషకులు, మేదావులు చర్చించుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా అక్రమ అరెస్టులకు నిరసనగా ఉద్యమానికి ఊపిరి పోస్తు రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక స్థానం దక్కించుకునే విదంగా మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి నిలచారని ప్రజలు, అభిమానులు, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్20, ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టీడీపీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అధ్యక్షతన సామూహిక రిలే నిరాహార దీక్షలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని ఈ వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అదే విధంగా ఎఫ్ఐఆర్‌లో పేరు లేకపోయినప్పటికి అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా దారుణమన్నారు. చంద్రబాబు నాయుడు తన 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతికి పాల్పడకుండా ఏ ఒక్క కేసు కూడా లేకుండా పాలన అందించారని ఆయన గుర్తు చేశారు. కేవలం ఈ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే కుట్రపూరితంగా ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్ పంపించడం జరిగిందని ఆయన అన్నారు. కేవలం టీడీపీకి వస్తున్న ప్రజాదరణను చూసి అలాగే యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టడాన్ని చూసి ఈ వైసీపీ పెద్దలకు వెన్నులో వణుకు మొదలైంద న్నారు. వెంటనే చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం దీక్షలో పాల్గొన్న వారికి ఎస్సీ సెల్ కృష్ణనాయక్, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, మూల రామేశ్వరరెడ్డి, మిట్టపల్లె సుబ్బారెడ్డి, పక్కీరారెడ్డి, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, బొబ్బల రామమద్దిలేటిరెడ్డిలు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రేగటి నాగిరెడ్డి, జనరల్ సెక్రటరీ జగదీశ్వరరెడ్డి, వాణిజ్య విభాగం మండల అధ ్యక్షులు బత్తుల గోపాల్‌రెడ్డి, పసుపల కామేష్, తలారి హరి, వంకధారి శేషప్రసాద్, వార్డుమెంబర్ లాయర్ నాగేంద్రారెడ్డి, యనకండ్ల ఖాదర్, ఉసేన్, మాధవ, కుళాయి, ఆరిఫ్, పల్లం బసవయ్య, శేఖర్, అప్పా, సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జగనన్న బహిరంగసభ భారీ విజయవంతం

- పార్టీ శ్రేణులకు, ప్రజలకు కృతజ్ఞతలు



**బేతంచెర్ల, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన సాగు నీరు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగసభను భారీ విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, పార్టీశ్రేణులకు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక వైసీపీ కార్యాలయం నందు వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంతోపాటు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును చూసి అశేషజనం ముఖ్యమంత్రి సభకు తరలిరావడం జరిగిందని వారన్నారు. పత్తికొండ, ఆలూరు, డోన్, పాణ్యం నియోజకవర్గాల్లోని ఎన్నో ఏళ్లుగా సాగునీరులేక ఇబ్బందులు పడుతున్న రైతన్నల ఆకాంక్షను లక్కసారగం దగ్గర ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి 77 చెరువులను నింపడం హర్షణీయమన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని వారన్నారు. ప్రతిఒక్కరు జగనన్న వెంటే ఉన్నారనడానికి ఈ బహిరంగసభ విజయవంతం కావడమే నాందని వారన్నారు. వారితోపాటు వైసీపీ నాయకులు ముర్తుజావలి, గూని నాగరాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అత్యంత వైభవంగా గణేష్ నిమజ్జనం



**చాగలమర్రి, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను సోమవారం ప్రతిష్ఠించారు. మూడు రోజుల పూజల అనంతరం బుధవారం అత్యంత వైభవంగా ఊరేగిస్తూ బాణసంచా పేలుస్తూ నిమజ్జనానికి తరలివెళ్లారు. పలు విగ్రహాల వద్ద ఉదయం నుంచే అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ కోలాటాల మధ్య భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వినాయ కనగర్‌లో ఉన్న గణనాథుడికి పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాలను గామోత్సవంగా తరలించి చాగలమర్రి సమీపంలోని కూలూరు సమీపంలో ఉన్న కుందూ నది, వక్కిలేరవాగులో సాంప్రదాయబద్ధంగా నిమజ్జనం నిర్వహించారు. ఈ నిమజ్జనానికి ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చాగలమర్రి ఎస్ఐ రమణయ్య, రాజుపాలెం ఎస్ఐ రాజగోపాల్ పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు.

## యుటిఎఫ్ ప్రచార జాతలు జయప్రదం చేయండి

**ఆదోని రూరల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** ఈ నెల 22న జిల్లాలో జరిగే యుటిఎఫ్ ప్రచార జాతలు జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి గాదిలింగప్ప, యుటిఎఫ్ ఆదోని రూరల్ అధ్యక్షులు వై రామాంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి నేటికి 49సం॥లు పూర్తి చేసుకుని 50వ వసంతంలోకి ప్రవేశించిన సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలు 2024 ఆగస్టు 10వ తేదీ వరకు జరుగుతాయన్నారు. అందులో భాగంగా విజయవాడలో అక్టోబరు 1న ప్రారంభమయ్యే స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణోత్సవ ప్రచారయాత్ర(జాత) రెండు ప్రాంతాల్లో ఈ నెల 21న బైక్ యాత్ర 22న పత్తికొండలో ఉదయం ప్రారంభమై కోడుమూరు, కర్నూలు కేంద్రాలలో జరుగుతుందన్నారు. యుటిఎఫ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్ లింగన్న, వై ఉరుకుదయ్య, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, జానకి, సరస్వతి, చెన్నయ్య పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు



**హాలహర్వి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** ఫర్టిలైజర్ షాపుల్లో ఎరువులు, పురుగుల మందులు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని ఏఓ శివశంకర్ అన్నారు. బుధవారం గూళ్యం, సిద్దాపురం గ్రామాల్లోని ఫర్టిలైజర్ షాపులో ఎరువులు, పురుగుల మందులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగుల మందులను విక్రయించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎరువులు కొనుగోలు చేసే రైతుల నుంచి ఆధార్ కార్డు నంబర్ ఈయాప్‌లో నమోదు చేసుకుని వేలిముద్రలు తీసుకున్న తరువాత ఎరువులు ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండ నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఫర్టిలైజర్ యజమానులు ప్రతి ఏటా లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. అనుమతి లేకుండ ఫర్టిలైజర్ షాపులు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట ఏఈఓలు అనుమప్ప, అగ్రికల్చర్ అసిస్టెంట్ మనోజ్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం



**ఆలూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలో వినాయక మండపాల్లో కొలువైన వినాయకుల నిమజ్జన కార్యక్రమం బుధవారం అశేష భక్తజనం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలో కొలువైన వినాయకులను భక్తులు ట్రాక్టర్, ఆటోలలో వినాయక విగ్రహాలనుకూర్చోబెట్టి మేళతాళాలు, కళశాలు, వివిధ వేషాధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనల ద్వారా ఊరేగింపుగా తీసుకెళ్లి హాలహర్వి మండలం బాపురం వద్దనున్న ఎల్ఎల్‌సి కాలువలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. పట్టణంలోని కోటవీధిలో ఉన్న గణేషుడిని భక్తులు భజనలతో ఊరేగించారు. నిమజ్జనం సందర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ సిఐ వెంకటేశ్వర్లు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై టీడీపీ శ్రేణులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ



**బేతంచెర్ల, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం టీడీపీ శ్రేణులు స్థానిక టీడీపీ కార్యాలయం నుండి పాతబస్టాండ్ వరకు కొవ్వొత్తులతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలతోపాటు పట్టణంలోని టీడీపీ శ్రేణులు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నాయనకులు మాట్లాడుతూ చంద్రబాబు పై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు బనాయిస్తుందని అన్ని కేసుల నుండి కడిగిన ముత్యంలా మా నాయకుడు బయటకు వస్తాడని వారు ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పంథా మార్చుకొనకపోతే భవిష్యత్తులో దీనికి రెట్టింపు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్, క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు, పట్టణ సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్, కార్యదర్శి సుధాకర్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు టైలర్ రాముడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గూటం శివ, ఆవుల రామకృష్ణ, కౌన్సిలర్లు రామాంజనేయులు, రామగోపాల్, నంద్యాల మధు, జాకీరుల్లాబేగ్, ఫయాజ్, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణనాధుల నిమజ్జనం



**బండిఆత్మకూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలో బుధవారం బొజ్జగణపతయ్యల నిమజ్జన కార్యక్రమాలను భక్తులు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. మండలంలో 50 వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనం చేశారు. సంతజూటూరు గ్రామంలో బొజ్జగణపయ్యను నిమజ్జనానికి తీసుకువెళ్తు దారుల వెంట యువకులు, మహిళలు ఆటపాటలతో చిందులతో నిమజ్జనానికి సాగనంపారు. మండలంలోని వివిధ గ్రామాలలో బండిఆత్మకూరు, కాకనూరు, ఎర్రగుంట్ల, శింగవరం, నారాయణపురం, పెద్దదేవులాపురం, పార్నపల్లె, ఏ కోడూరు గ్రామాల్లో గణపతయ్యను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్దలతో నిమజ్జనం చేశారు. అయా గ్రామాల్లో వినాయకుని లడ్డును గ్రామస్థులు వేలం పాటల్లో దక్కించుకున్నారు.

## ప్రశాంతంగా గణేష్‌నిమజ్జనం కార్యక్రమం

**పగిడ్యాల, సెప్టంబరు 20, ప్రభాతవార్త**



ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమము జరిగిందనీ ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున తెలిపారు. పగిడ్యాల మండలంలో వినాయకచవితి పండుగ సందర్భంగా విఘ్నేశ్వరులను ప్రతిష్ఠించి మూడు రోజులు భక్తిశ్రద ్దలతో కాయకర్పూరం అందించి ప్రత్యేకపూజలు చేశారు. బుధవారం పగిడ్యాల, నెహ్రూనగర్, ప్రాతకోట గ్రామాలలో బుధవారం విఘ్నేశ్వరులను పురవీదులగుండా ఊరేగింపు నిర్వహించి సమీపంలోని కేసీకెనాల్‌లో గణేష్ నిమజ్జనం చేయాడం జరిగింది. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముచ్చుమర్రి ఎస్ఐ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగాప్రజలు భక్తిశ్రద్దలతో గనేష్ నిమజ్జనం చేశారనీ ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున తెలిపారు.

## గంగమ్మ ఒడికి గణనాధుడు



**నందవరం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** గణేష్ నిమ్మజ్జనం కన్నులపండువలా జరిగింది. విశేషపూజలందుకున్న గణనాధుడు గంగమ్మఒడికి బుధవారం చేరాడు. పోయిరా గణపయ్య.... పోయిరావయ్య అంటూ భక్తులు నిమజ్జనం చేశారు. వర్షంలోను నిమజ్జన కార ్యక్రమం కొనసాగింది. వినాయక చవితిని పురస్కరించుకొని ఈనెల 18 నుంచి వాడ వాడలా విఘ్నేశ్వరుడు కొలువుతీరాడు. ప్రజలు భక్తిశ్రద్దలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్నారు. మూడవ రోజు బుధవారంమండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ నిమజ్జనం జరిగింది. గణనాధుడి శోభాయాత్ర, నిమజ్జనం కోసం పోలీస్ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

## వినాయక నిమజ్జనానికి 9వ రోజు తరలిరావాలి

**కరూ ్నలు విద్య, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని భకి ్తశ్రద్దలతో వాడ వాడల్లో శ్రీగణేష్ విగ్రహాలను దాదాపు 2000 వేల విగ్రహాలను ప్రతిష్ ్ఠంచారు. ఈఏడాది మన రాష్ట్రంతో పాటు కర్నాటక రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల వినాయకఘాట్ నందు తగినంత నీరు లేకపోవడంతో 5,7 రోజుల్లో అనగా శుక్రవారం 24వ తేది ఆదివారం వినాయక నిమజ్జనం చేయువారు ఏవరు కూడ వినాయకఘాట్‌లో నిమజ్జన కార్యక్రమం చేయకూడదని శ్రీగణేష్ మహోత్సవ కేంద్ర సమితి విజ్ఞప్తి చేసింది. నగరంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలు 9వ రోజు 26వ తేది మంగళవారం నిమజ్జనానికి తరలిరావాలని శ్రీగణేష్ కేంద్ర కమిటి కోరారు. ఈవిషయంలో మండపాల నిర్వాహకులందరు ఉత్సవ సమితికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జన ఏర్పాట్లు చర్చించడానికి 1వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మొదటి ప్రఖండ నిర్వాహకులందరు 23 శనివారం సాయంత్రం 6 గంటలకు చిత్రారి వీధిలోని నిమిషాంబ దేవాలయంలో సమావేశానికి హాజరుకావాలని, 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మండపాల నిర్వాహకులందరు 23న సాయంత్రం కల్లూరిలోని అమ్మవారిశాల యందు సమావేశానికి హాజరుకావాలని, 3వ పట్టణ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని మండపముల నిర్వాహకులందరు 22వ తేది శుక్రవారం సాయంత్రం 6 గంటలకు వినాయక ఘాట్ నందలి వినాయక మందిరంలో సమావేశానికి హాజరుకావాలని గణేష్ మహోత ్సవ కేంద్ర సమితి విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనాన్ని జరుపుకోవాలి

**చాగలమర్రి, సెప్టెంబర్20, ప్రభాతవార్త:**



గణేష్ నిమజ్జనాన్ని సమస్యలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకటరామయ్య సూచించారు. బుధవారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో జరుగుతున్న వినాయక నిమజ్జనాన్ని ఆయన సందర్శించారు. గత సంవత్సరం ఇదే గణేష్ ఉత్సవాల్లో దళితులకు, ఉన్నత వర్గాలకు ఘర్షణ చోటుచేసుకుని కేసుల వరకు వెళ్లడంతో ఆయన ముందుగా గ్రామాన్ని సందర్శించి గ్రామ పెద్దలు, వినాయక కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సంఘటనలకు ఘర్షణలు పడకుండా కలిసిమెలసి ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతు నాయక్, చాగలమర్రి ఎస్ఐ రమణయ్య, గ్రామ పెద్దలు లక్ష్మిరెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి, గురుశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సీజన్‌వ్యాదులు పట్ల జాగ్రత్తలుతీసుకోవాలి - ఎంపిడిఓ



**పగిడ్యాల, సెప్టంబరు 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్నిగ్రామ పంచాయతీ పరిధిలో సీజన్‌వ్యాదులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ మండల అభివృద్ధి అధికారిబివి.రమణ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంనీరింగ్ అసిస్టెంట్‌లతో బుధవారం సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పారిశుద్యంపైన ప్రత్యేక దృష్టిసారించాలనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ సూచించారు.ప్రాథమిక అరోగ్య కేంద్రంవైద్యాధికారి డాక్టర్ మోహన్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు తీసుకునేఆహారం, త్రాగునీరు,అరోగ్యవిషయాలపట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఏలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. మండల విస్తరణాధికారిబిఎల్.నాగేంద్రయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ప్రతిఒక్క విద్యార్థి ఒక బాలశాస్త్రవేత్తగా ఎదగాలి



**నంద్యాల విద్య, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** ప్రాథమిక స్థాయి నుంచేవిద్యార్థులకు శాస్త్ర పరిశోధనలపై అవగాహన పెంచి సైన్స్ ప్రాజెక్టులను తయారుచేయడానికి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి బ్రహ్మం, జిల్లా సైన్స్‌కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం ఓ ప్రైవేట్ పిజి కళాశాలలో సైన్స్ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో పరిశీలన, సమాచార సేకరణ, విశ్లేషణ, సృజనాత్మక నిజజీవిత సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయులు శాస్త్రీయ దృక్పదాన్ని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులను బాలశాస్త్రవేత్తలుగా చేసేందుకు వారి చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలన్నారు. చంద్రయాన్-3 విద్యార్థులకు చూపించి వారిలో శాస్త్రవేత్తలుగా ఎదగాలన్న సంకల్పాన్ని బలపరచాలన్నారు. ఎన్‌జిసి కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, జి నాగేంద్రకుమార్, జిల్లా సైన్స్ అధికారి సుందర్‌రావు, నీలిమా, శేఖర్, పినాకపాణితో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



**హాలహర్వి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్వి, గూళ్యం, చింతకుంట, అర్థగేరి తదితర గ్రామాల్లో బుధవారం వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా స్వామి వారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, పాలాభిషేకం, గంగపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం జై గణపతి పప్పా అంటూ వినాయక విగ్రహాలను బాపురం ఎల్ఎల్‌సి కాలువలో నిమజ్జనం చేశారు. నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ నాగేంద్ర ఆయా గ్రామాల్లో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, బాపురం మాజీ సర్పంచ్ నాగేంద్ర, వైసిపి నాయకులు దిబ్బలింగ తదితరులు పాల్గొన్నారు.

## కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి



**ఆలూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** ఆలూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి హనుమంత, మండల కార్యదర్శి ఈరన్నలు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని అగ్రహారం, కురువళ్లి గ్రామాల్లో రైతుల పంటపొలాలను పరిశీలించి వారితో మాట్లాడడం జరిగింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో జూలై, ఆగస్టు నెలలో సరైన వర్షాలు రాకపోవడం వల్ల రైతులు వేసిన పత్తి, వేరుశనగ, ఆముదం, ఉల్లి, సద్ద తదతర పంటలు దెబ్బతిన్నాయని, అరకొర పండిన పంటలను జింకలు, పురుగులు పడి పంట నాశనం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే యుద్ధప్రాతిపదికన సర్వేలు చేసి ఎకరాకు రూ.30వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న ఆలూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు హనుమంతప్ప, ఆంజనేయ, వీరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి..!



**కర్నూలు రూరల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పూర్వవిద్యార్థి, గ్రామ నివాసి, గీతాంజలి నర్సింగ్ కాలేజీ అధినేత పెరుగు విజయవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాకీ క్రీడాకారులకు రూ.20వేల హాకీ కిట్స్‌ను అందచేశారు. ఈ కార్యక్రమానికి పూర్వవిద్యార్థి, గ్రామ నివాసి, గీతాంజలి నర్సింగ్ కాలేజీ అధినేత పెరుగు విజయవర్ధన్‌రెడ్డితో పాటు మాజీ జిల్లా వ్యాయామ సంఘం అధ్యక్షులు, విశ్వభారతి నర్సింగ్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, పాఠశాల హెచ్ఎం బి వెంకటరాముడు, ఫిజికల్ డైరెక్టర్, జిల్లా వ్యాయామ సంఘం ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటరాముడు మాట్లాడుతూ తమ విద్యార్థులు హాకీ, కబడ్డీలో రాణిస్తున్నారని, రూ.20వేల హాకీ కిట్స్ ఇచ్చినందుకు విజయవర్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విజయవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలోనే చదువుకున్నానని పాఠశాలపై మక్కువతో ఈ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు క్రీడల్లో విద్యార్థులను జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతుండడం వల్ల ఇంకా రాణించాలని హాకీ కిట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనవంతు సహాయం చేస్తానని తెలిపారు. ఆగస్టులో క్రీడా దినోత్సవం సందర్భంగా కర్నూలు స్టేడియంలో ఒలంపిక్ అసోసియేషన్ నిర్వహించిన హాకీ పోటీలలో విజేతలైన వారికి షీల్డులు, మెడల్స్‌ను, రూ.20వేల హాకీ కిట్స్‌ను విజయవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. క్రీడా పరికరాలు అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజయవర్ధన్‌రెడ్డిని, కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు.

## వైభవంగా గణేష్ నిమజ్జనం



**దేవనకొండ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణేష్ నిమజ్జనం వైభవంగా జరిగింది. మూడురోజుల పాటు పూజలందుకుని నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులను చూడడానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. వాయిద్యాలతో వినాయకులను నిమజ్జనం చేశారు. కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరుకు చెందిన డప్పు వాయిద్యాలు ప్రజలను ఆకట్టుకుంది. మండలంలో నిమజ్జన కార్యక్రమంలో ఎక్కడ అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ భూపాలుడు బందోబస్తు నిర్వహించారు. మండలంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరగడంతో ఎస్ఐ మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిమజ్జనం వేడుకల్లో జడ్‌పిటిసి కిట్టు, దేవనకొండ అయ్యప్ప స్వామి కమిటీ చైర్మన్ వేణు మహరాజ్ తదతరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష్యతోనే చంద్రబాబు జైలుకి



**ఆస్పరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** రాజకీయ కక్ష్యతోనే ప్రభుత్వం చంద్రబాబును జైలుకి పంపిందని టిడిపి యువ నాయకులు కె సతీష్‌కుమార్ అన్నారు. చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక అంబేద్కర్ కాలనీలో టిడిపి యూత్ మరియు తెలుగు మహిళలు వినాయకుడికి పూజలు నిర్వహించి వినాయకుని వద్ద చంద్రబాబును విడుదల చేయాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్ష్యసాధింపే లక్ష్యంగా అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న దుర్మార్గపు సిఎం జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. చంద్రబాబు పాలనలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ప్రారంభిస్తే సైకో జగన్ అధికారంలోకి వచ్చి స్కిల్ డెవలప్‌మెంట్‌ని కిల్ చేసి విధ్వంసపాలన సాగిస్తున్నారన్నారు. తెలుగు మహిళలు వరాలమ్మ, లక్ష్మీ, మారెమ్మ, మహాలక్ష్మి, సంజమ్మ, అనిత, తెలుగు యువత నాయకులు మారేష్, శేఖర్, సంజన్న, రామాంజి, లోకేష్, మనోహర్ తదితరులున్నారు.

## 27 సంవత్సరాల చరిత్రను తిరగ రాసిన ప్రదాని మోడీ



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** దేశ చరిత్రలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మారి 27 సంవత్సరాలు పాటు పార్లమెంటులో పెండింగులో పడుతూ వస్తున్న మహిళా బిల్లు పెట్టి దేశ చిత్రను ప్రదాని మోడీ తిరగ రాశారని జిల్లా బిజేపి ప్రదానకార్యదర్శి షేక్ చాందినీ అన్నారు. బుదవారము ప్రదాని నేతృత్వంలో మహిళా బిల్లును తీసుకుని రావడము ఎంతో చారిత్రాత్మకము దీనితో దేశం వ్యాప్తంగా హర్షద్వానాలు వెల్లు వెత్తాయి అందులో బాగంగా జిల్లా బిజేపి ప్రదాన కార్యదర్శి షేక్ చాందినీ మోడీ చిత్ర పటానికి పాలాభిషేకము చేశారు ఈసందర్భముగా అమె మాట్లాడుతూ ప్రదాని ఎంతో దౌర్యశాలని గతంలో మన దేశాన్ని ఎంతో మంది ప్రదానులు పాలించారు కాని ఎవరు మహిళ బిల్లును తీసుకుని రాలేక పోయాని ఈయన తీసుకుని రావమడు దేశ యావత్తు మహిళలు మోడీకి దన్యవాదాలు చెబుతున్నారని చెప్పారు. ఈకార్యక్రమములో మహిళలు బిజేపి నాయకులు పాల్గొనా న్నరు.

## ప్రమాదవశాత్తు వరిగడ్డి దగ్ధం : రూ.20,000 ఆస్థినష్టం



**మంత్రాలయం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** నియోజక వర్గకేంద్రమైన మంత్రాయలంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి వరిగడ్డి దగ్ధమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు మంత్రాలయం పట్టణానికి చెందిన ఖాసిం అనేరైతు స్మశానము వద్ద పశుగ్రాసం నిమిత్తం వరిగడ్డి నిల్వవుంచాడు. అయితే ఏమి జరిగిందో తెలియదు ప్రమాదవశాత్తు వరిగడ్డికి నిప్పు అంటుకొని పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటనలో పశుగ్రాసం మొత్తం కాలి బూడిదయ్యింది. రైతుకు సుమారు రూ.20,000 ఆస్థినష్టం సంభవించింది. పశుగ్రాసం కాలిపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతు కుటంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



**కొత్తపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** మండ పరిధిలోని నందికుంట గ్రామానికి చెందిన కౌలు రైతు శ్రీనువాసులు తనకున్న అర ఎకరా పొలంతో పాటు మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి, మినుము, మొక్కజొన్న, పంటలు వేస్తు గత ఆరు సంవత్సరాలుగా సాగు చేసుకుంటు జీవిస్తున్నాడు. అయితే వర్షాబావ పరిస్థితుల వల్ల పంటలు దిగుబడి లేక అప్పులు అధికం కావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాని అతని కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి వేంకటేవ్వరరావు, మాబాషా మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి కౌలు రైతును ప్రభుత్వ ఆదుకోవాలని నిత్యం ఎక్కడో ఒక్కచోట ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని మృతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## టిడిపి ఆద్వర్యంలో కొనసాగుతున్న పోస్టుకార్డు ఉద్యమం - మాజీ హాజ్ కమిటి చైర్మన్ అహ్మద్‌హుసేన్



**ఆత్మకూరు సెప్టెంబర్20, ప్రభాతవార్త:** నారా చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా బుదవారం పట్టణంలోని టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ మాజీ హాజ్‌కమిటి చైర్మన్ మొమిన్ అహ్మద్‌హుసేన్, టిడిపి అధికార ప్రతినిధి మొమిన్ ముస్తాఫ ఆద్వర యంలో కొనసాగుతున్న పోస్టుకార్డు ఉద్యమానికి మైనార్టీ నాయకులు పెద్దఎత్తున్న హాజరైయ్యారు. పోస్టుకార్డులో లెటరులు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్టంలో మచ్చలేని ముఖ్యమంత్రిగా గుర్తింపు తెచ్చుకున్న చంద్రబాబునాయుడుపై అక్రమ అరెస్టులు చేయించడం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి మయంలో మునిగి తేలిన ముఖ్యమంత్రి రాజ్యం ఏళ్లుతుంటే ప్రజల కోసం పాటుపడే మహానాయకుడుని అక్రమ అరెస్టులతో ఎన్ని రోజులు నిర్బందిస్తారని ప్రశ్నించారు. ప్రతి రోజు ప్రజలను చైతన్యం చేస్తూ సంతకాల సేకరణ చేస్తూ మహిళలు నుంచి స్పందని వస్తుందన్నారు. చంద్రబాబుకు త్వరలోనే బెయిల్ వస్తుందని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కలిముల్లా, ఖలీల్, నబిసా, జబివుల్లా, మస్తాన్‌వలి, సలాం, సుల్తాన్, మన్సుర్, బసీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్యూరింగ్ మెడిటేషన్ సేఫ్టీపైన అవగాహన సదస్సు



**కర్నూలు విద్య, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు నేషనల్ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా బుధవారం వైద్యనిపుణులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ ఫార్మకో విజిలెన్స్ ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ప్రస్తుతం ఇది ఉజ్వల భవిష్యత్తును విద్యార్థులకు అందజేస్తున్నదిగా కొనియాడారు. ఇందులో భాగంగా కర్నూలు మెడికల్ కళాశాల ఫార్మకాలజి ప్రొఫెసర్ అండ హెచ్ఓడి డా.పి రాజేష్, ఎడిఆర్ మానిటరింగ్ కో-ఆర్డినేటర్ విద్యార్థులకు ఫార్మకో విజిలెన్స్ యొక్క హిస్టరీ ప్రస్తుత మెడికేషన్ సిస్టంలో దాని యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. డా.జి భానుప్రకాష్ ఎండి అసిస్టెంటు ప్రొఫెసర్ ఫార్మకాలజి డిపార్టుమెంట్ కర్నూలు మెడికల్ కళాశాల వారు డి సతీష్‌కుమార్, ఫార్మకో విజిలెన్స్ అసోసియేషన్ కర్నూలు మెడికల్ కళాశాల వారు ఎడిఆర్ఎస్ మందుల వాడకంలో వచ్చే దుష్పలితాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్, రాజ్‌కుమార్ ఫార్మకో విజిలెన్స్ కో-ఆర్డినేటర్ ఆర్ రఘువీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగు మందులు,విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**కొత్తపల్లి, సెప్టెంబర్20, ప్రభాతవార్త ;** నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి కె.మహేష్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని గోకవరం గ్రామంలో జరుగుతున్న పంట నమోదును పరిశీలించారు. పంటనమోదు అయిన రైతుల వివరాలు సుపర్ చెక్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అనధికార పురుగుమందులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పంటసాగుచేసిన ప్రతిరైతు పంట నమోదు చేయించుకొని పంటనమోదు ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. పంటనమోదును త్వరగాపూర్తిచేయలని సిబ్బందికి ఆయన తెలిపారు. పీయం కిసాన్ డబ్బులు పడని రైతులు పీయంకిసాన్ ఈకేవైసి చేయించుకోవాలన్నారు. అవసరమైన ఎరువులు రైతుభరోసా కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం రబీ సీజన్ లో సాగుచేయబోతున్న పలురకాల పంటల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతుభరోసా ఇంఛార్జ్ ఎంపీఈఓ ఎస్.ఇమ్రాన్, గ్రామరైతులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి అట్టహాసంగా తరలిన బొజ్జగణపయ్యలు

**-లడ్డు ధర రూ.54,300లు**



**వెలుగోడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా పట్టణంలోని మండపాలలో కొలువుతీరి విశేషపూజలు అందుకున్న బొజ్జగణ పయ్యలు బుధవారం అశేష భక్తజనుల మధ్య మేళాతాళాలతో నిమజ్జనానికి తరలివెళ్ళారు. పట్టణంలో 40 చోట్ల కొలువు తీరడంతో భక్తు లు అత్యంత భక్తి శ్రద్దలతో ప్రతి రోజు భజ న లు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్న దానాలు చేశారు. గంగాబావి వీధిలో స్వామివా రి లడ్డు ను వేయగా రూ. 54,300లకు పెంట్లవెళ్ళి బాలమ్మ కుమారులు దక్కించుకున్నారు. గాలేరి నీటి ప్రవా హం వద్ద ప్రశాంతగా నిమజ్జన చేశారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా యం.పి.పి. లాలం రమేష్, తహాసిల్దార్ నారాయణరెడ్డి, ఆత్మకూరు సి.ఐ. వెలుగోడు ఎస్సై వెంకటప్రసాద్ పర్యవేక్షించారు.

## బ్లడ్ క్యాన్సర్ నయం చేయదగిన రోగం

**-బ్లడ్ క్యాన్సర్‌పై విజయం సాధించిన సర్వేయర్ సమ్మిట్**

**-హైదరాబాద్ యశోద ఆసుపత్రి డాక్టరు అవగాహన సదస్సు**



**నంద్యాల విద్య, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** బ్లడ్ క్యాన్సర్ అనే వ్యాధి పూర్తిగా నయంచేయబడే రోగమని విజయవంతమైన చికిత్స తరువాత మనలాగ సాధారణ జీవితాన్ని గడపవచ్చని సోమాజిగూడ యశోధ ఆసుపత్రి సీనియర్ హేమట్రాలజిస్ట్ బిఎంటి స్పెషలిస్టు డాక్టర్ గణేష్, జైశేత్వార్ పేర్కొన్నారు. బుధవారం నంద్యాల్లోని ఒక ప్రముఖ హోటల్‌లో బ్లడ్ క్యాన్సర్ సర్వేవర్స్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసంవత్సరం బ్లడ్ క్యాన్సర్ దే థిమ్ నేటి నిర్ధారణ, రేపటి అశ అనే అంశాలపై పరిశోధించారు. బ్లడ్ క్యాన్సర్ పరిశోధన, చికిత్సలో తాజా పురోగతిని వివరించి హైలెట్ చేశారు. దేశంలో రక రకాల క్యాన్సర్‌లున్నాయని ఇందులో ఒక రకమైన క్యాన్సర్ బ్లడ్ క్యాన్సర్ అన్నారు. బ్లడ్ క్యాన్సర్‌ను హేమాటోలాజిక్ క్యాన్సర్ అని కూడ పిలుస్తారు. రక్తక్యాన్సర్‌లకు వ్యతిరేకంగా మరింత విజయం సాధించడంలో యశోధ ఆసుపత్రి సోమాజిగూడలోని వైద్యబృందం అందుబాటులో ఉంటుందన్నారు. భారతదేశంలో సంవత్సరానికి 80 వేల రక్త క్యాన్సర్‌లు నిర్ధారణ అవుతున్నాయని ప్రతి 7 సెకెన్లకు ఒక కొత్త రక్తక్యాన్సర్ బయటపడుతుందన్నారు. భారతదేశంతో బ్లడ్ క్యాన్సర్‌లు నివారించుకోకపోతే ప్రతి 20 సెకెన్లకు మరిణిస్తారని పేర్కొన్నారు. ఎముక మధ్యమార్పిడి దా ్వర అదు ్భతమైన మెరుగుదలను చూసిందన్నారు. రోగులలో రక్తక్యాన్సర్ నయం చేయడానికి కొత్త కొత్త అవకాశాలున్నాయని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాకు చెందిన కాల్వ రాముదు, లీలావతిలు బ్లడ్ క్యాన్సర్ నుంచి ఉపసమనం లభించిందన్నారు. వ్యాధిభారీనపడిన వారికి అదుకునేందుకు ఈప్రాణాంతకవ్యాధి నివారణకు కనుగునే దిశగా పయనిద్దామని పిలుపునిచ్చామన్నారు. బ్లడ్ క్యాన్సర్‌లు తీవ్రమైన రుగ్మతల నుంచి అవగాహన పెంచడంలో ఆశాజనకంగా ఉండడానికి పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. డా.గణేష్‌తో పాటు సోమాజిగూడ యశోధ ఆసుపత్రి మేనేజర్లు రాధకృష్ణ, చిందబర్‌రావు, రమణయాదవ్‌లు పాల్గొన్నారు.

## క్రీడారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న జగనన్న



**నందికొట్కూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** రాష్టంలో జగనన్న ప్రభుత్వం క్రీడారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని దీనిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటాలని పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 మరియు 14 క్రీడాకారుల ఎంపికను చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు మురళీకృష్ణారెడ్డి రిబ్బన్ కట్‌చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు నందికొట్కూరు ప్రాంతం క్రీడలకు పుట్టినిల్లులాంటిదని ఇక్కడ ఎంతో మంది గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదిగారని వారు తెలిపారు. క్రీడలలో సాధించిన సర్టిఫికెట్లు ఉద్యోగావకాశాలకు తోడ్పడుతాయని, చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి, ఎం.ఇ.ఓ.ఫైజున్నిషాబేగం, మార్కెట్‌యార్డు చైర్మన్ షేక్‌రహత్, కౌన్సిలర్లు రూపాదేవి, లాలువరప్రసాద్, అబ్దుల్‌రవూఫ్, నంద్యాల జిల్లా ఆప్-కో-ఆర్డినేటర్ ఎస్.రవికుమార్, నంద్యాల జిల్లా ఎస్జిఎఫ్ నిర్వాహాకులు శ్రీనాథ్, శ్రీనవనంది హైస్కూల్ కరస్పాండెంట్ బి.శ్రీధర్, నంది జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజుకు చేరుకున్న తెదేపా రిలే నిరాహార దీక్షలు



**ఆదోని, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 8వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం రిలే నిరాహార దీక్ష అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై దీక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు మదిరె భాస్కర్‌రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సాదీ రవూఫ్‌లు మాట్లాడుతూ మాజీ సిఎం చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మా నాయకుడి కోసం ఎంతవరకైనా పోరాడుతామన్నారు. మా నాయకుడిని ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజా సంకల్పం పెరుగుతుందే కానీ తగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబగల్ ఫకృద్దీన్, సోమశేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, మల్లికార్జున, నారాయణపురం షాషావలి, కారుమంచి శ్రీనివాసులు, మల్లేశ్వరప్ప, మద్దికెర రామకృష్ణ, మైనార్టీ ఎండి హుస్సేన్, ఇస్మాయిల్ భాష, కన్నె జగదీష్, బద్రిస్వామి, పక్కీరప్ప, రాముడు, రమేష్, తిమ్మప్ప, శ్రీనివాస్ తదితరులున్నారు.

## జిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు



**నంద్యాల టెక్కె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రిమండలిచే అమోదించబడిన గ్యారెంటి పెన్షన్ స్కీమ్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు అంగీకరించడం లేదని అప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్‌రావు, అప్టా రాష్ట్ర అధ్యక్షులు గణపతిరావు, జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మేకల సుబ్బన్న, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌లు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయాల్లో సమావేశం నిర్వహించారు. ఈపెన్షన్‌స్కీమ్‌లో గ్యారెంటీ ఉంది కానీ, పెన్షన్ ఇవ్వడంలో గ్యారెంటీ లేదన్నారు. కావునా దీన్ని గ్యారెంటీ లేని పెన్షన్‌గా పేర్కొంటున్నామన్నారు. ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను తీసుకువస్తామని చెప్పి నేడు జిపిఎస్‌ను తీసుకురావడం ఉపాధ్యాయ ఉద్యోగులను మోసం చేయడమేనని వారు అరోపించారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించినప్పుడు గ్యారెంటి పెన్షన్‌స్కీమ్‌ను వ్యతిరేకించామన్నారు. ఉద్యోగులకు ఇది ఒక చీకటి రోజుగా నిలిచిపోతుందన్నారు. ఈపెన్షన్‌తో ఉద్యోగుల పరిస్థితి పెన్నంలోనుంచి పొయ్యిలోపడినట్లు ఉందని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసి ఉపాధ్యాయ ఉద్యోగుల అభిమానాన్ని చూరగొనాలని వారు పేర్కొన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంగమ్మ చెంతకు..గణపయ్య..

**:-ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు..**



**కోసిగి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** మూడు రోజులుగా పూజలందుకుంటున్న గణనాథులు ఇక బై బై వచ్చే సంవత్సరం కలుద్దామంటూ బుధవారం నిమజ్జనానికి గంగమ్మ చెంతకు తరలడంతో కోసిగిలో సందడి నెలకొంది..నిమజ్జనం సందర్భంగా పలు ప్రాంతాల్లో గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేసారు.. ప్రత్యేక అలంకరణలో ట్రాక్టర్‌పై ఉంచి మేళ తాళాలు, బాణా సంచా, డప్పు వాయిద్యాల నడుమ యువకుల కేరింతలతో గణపతి నిమజ్జనోత్సవాలను కోలాహలంగా నిర్వహించారు.. ముందుగా మహిళలు భారీ సంఖ్యలో చేరి గణపతికి పూజలు చేసి హారతులను పట్టారు.. అలాగే మండలంలోని అగసనూరు, జంపాపురం, చిన్నభూంపల్లి, ఐరన్‌గల్ గ్రామాల్లో కూడా గణపతిని నిమజ్జనం చేసారు. అనంతరం తుంగభద్ర నదిలో కొంతమంది, బెలగల్ చెరువులో మరి కొంతమంది వినాయకుడిని నిమజ్జనం చేసి తమ ముడుపులు చెల్లించుకున్నారు. **వినాయకుడి లడ్డు వేలం:** హనీ కంప్యూటర్ నిర్వహకులు నాగేంద్రకుమార్ అనే భక్తుడు రూ.6116లకు కైవసం చేసుకుని తన భక్తిని చాటుకున్నాడు.

## సిఎం జగనన్నను కలిసిన మాజీ జడ్పీటిసి దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి



**వెల్దుర్తి, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** కర్నూలు, నంద్యాల జిల్లాల పర్యటనలో భాగంగా పత్తికొండ ని యోజకవర్గ ంలోని క్రిష్ణగిరి మండలం ఆలంకొండ పంప్‌హౌస్‌ను ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సచివా లయం గృహసారథుల వెల్దుర్తి మండల కన్వీనర్, మాజీ జడ్పీటిసి దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎంకు ఆయన కరచాలనం చేసి నమస్కరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ వైకాపా అభివృద్ధికి గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేసేందుకు కష్టపడాలని సూచించారు. రాబోవు ఎన్నికల్లో శ్రీదేవమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంను కలిసిన వారిలో సమీర్‌రెడ్డితో పాటు వెల్దుర్తి మండల వైకాపా నాయకులు సూదేపల్లి శరభారెడ్డి, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, రామళ్లకోట రాధాక్రిష్ణారెడ్డి, నర్సాపురం ఎస్.క్రిష్ణారెడ్డి, మాలిక్‌బాష పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో బొజ్జ గణపయ్యల నిమజ్జనం



**హొళగుంద, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో బుధవారం బొజ్జ గణపయ్య నిమజ్జనం అశేష జనుల మధ్య అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. హొళగుందలో దాదాపు 35చోట్ల గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. మూడురోజుల పాటు భక్తుల చేత పూజలందుకున్న వినాయకుడు బుధవారం నిమజ్జనానికి తరలివెళ్లారు. ఎల్ఎల్‌సి కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ నిమజ్జనం చేశారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, సిఐలు వెంకటేశ్వర్లు, రామానుజులు, ఎస్ఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ శ్రీనివాసులు భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అలాగే మండలంలోని ఎల్లార్తి, గజ్జహళ్లి, చిన్నహ్యాట, పెద్దహ్యాట, హెబ్బటం, లింగంపల్లి, ఇంగళదహాల్ తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, డాక్టర్ తిప్పయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు సక్రమమే....

**- చంద్రబాబునాయుడిపై అవినీతి ఆరోపణలు ఉన్నందువల్లే బెయిల్ నిరాకరణ**



**ఆదోనిలీగల్, సెప్టెంబర్20, ప్రభాతవార్త ;** మాజీ సీఎం చంద్రబాబునాయుడు అరెస్టు సక్రమమేనని, చంద్రబాబునాయుడిపై అవినీతి ఆరోపణలు ఉన్నందువల్లే కోర్టు కూడా బెయిల్ ఇవ్వకుండా నిరాకరిస్తుందని వైఎస్సార్‌సీపీ ఆదోని పట్టణాధ్యక్షులు దేవా, కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ఎస్.గోపాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవదాసు, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శోభాలత పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వారం రోజులుగా రిమాండ్‌లో ఉన్నందువల్ల కక్ష్యసాధింపు చర్యల్లో భాగంగా ఆయనపైన నిరాధారమైన ఆరోపణలు మోపి సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే జైలుకు పంపారని ఆరోపించడం తగదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాస్తవాలు తెలియకుండా వారు ఆందోళనలు చేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నందువల్లే న్యాయస్థానాలు బెయిల్ ఇవ్వడంలేదని, ఈ విషయం ప్రజలకు కూడా తెలుసునని చెప్పారు. నిజంగా చంద్రబాబు నిర్దోషి అయిన పక్షంలో కోర్టులో తన నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. అంతేగానీ రూ.371 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం చేశాడని సీఐడీ, ఇతర దర్యాప్తు సంస్థలు కోర్టులో వాదోపవాదాల ద్వారా నిరూపించడం జరుగుతుందన్నారు. వారిపైన ఇప్పుడున్న కేసులే కాకుండా ఇతర అవినీతి కేసులు కూడా కోర్టులో దాఖలు చేయబడుతున్నాయన్నారు. టీడీపీ నాయకులు చేసే పోరాటాల వల్ల చంద్రబాబునాయుడు బయటకు రాలేడన్నారు. ఈ విషయాన్ని గమనించి ఆందోళనలు విరమించుకుంటే హుందాగా ఉంటుందని పార్టీ నాయకులకు హితవు పలికారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు సుగుణమ్మ, పోలీసు కార్పొరేషన్ డైరెక్టర్ రేణుక, శ్రీలత, ఆంధ్ర లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోంది

:-టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**మంత్రాలయం,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:** ప్రస్తుతం రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బదులుగా రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని అందులో భాగంగానే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినట్లు టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.బుధవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మేముసైతం అంటూ దళితులు ముందుకు రావడం చాలా సంతోషమన్నారు. టిడిపి నాయకులు ముందుగా ర్యాలీగా వెళ్ళి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ నిరాహార దీక్షకు మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్ బత్తిన వెంకటరాముడు పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,ఎస్‌సిసెల్ నాయకులు యోబు,రాజాబాబు,మారెప్ప అధిక సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.

## ఓటర్ల ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నాం



**ఆదోని రూరల్,సెప్టెంబరు 20,ప్రభాతవార్త :** ఓటర్ల ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఆదోని నియోజకవర్గ ఎన్నికల అధికారి,సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం సబ్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు నందు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ ఎన్నికల అధికారి,సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ పకడ్బందీగా చేపడుతున్నామని ఒకే కుటుంబంలోని సభ్యులందరు ఒకే పోలింగ్ బూత్‌లో ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. వివిధ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఓటర్ల పరిశీలన సమయంలో వెరిఫికేషన్ సక్రమంగా చేసేలా చూడాలని,కొన్ని ప్రాంతాల్లో వలస వెళ్లిన కుటుంబాల ఓట్లను కూడా పరిశీలించాలని ప్రతి ఓటరు ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్20,ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను బుదువారంనాడు శ్రీశైలం నియెజకవర్గం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం ఆలయం వద్దకు చేరుకునా న్రు.వారికి ఆల య రాజగోపురం వద్ద సంప్రదాయబద్దంగా ఆలయ సహా య కార్యనిర్వహణాదికారి ఐ.ఎన్.వి.మోహన్ ,అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మ వారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వచనాలు వల్లించి తీర్ద ప్రసాదాలు అందించారు.తదుపరి ఆలయ అదికారులు శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మ వార్ల చిత్రపటంను భహుకరించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



**కోవెలకుంట్ల,సెప్టెంబరు 20,ప్రభాతవార్త :** రైతుల అవసరానలు అసరాగా చేసుకుని నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎఓ నిరంజన్ అన్నారు. బుదవారము కోవెలకుంట్ల పట్టణంలోని పలు విత్తనాలు దుఖానానలు అయన అకస్మికంగా తనికీ చేశారు అందులో బాగంగా విత్తనాలు బ్రాండును. కంపెనీల, మార్కులను, నాణ్యతలను తనికీ చేశారు. అలాగే రైతుకలు కొనుగోలు చేయు సమయంలో బిల్లుఉ ఇచ్చిన తీరును కూడా చెక్ చేశారు. ఈసందర భ్రముగా అయన మాట్లాడుతూ రైతులు కూడా నాసిరకము విత్తనాలు కొనుగోలు చేయ్యకుండా బ్రాండెండ్ కంపెనీల విత్తనాలు కొనుగోలు చేసి బిల్లు తీసుకోవాలని చెప్పారు. పంట వచ్చు వరకు వాటిని సంబందించిన సంచులను బిల్లు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# భక్తజనసంద్రంలో ముగిసిన వినాయక నిమజ్జనం

**ఆత్మకూరు సెప్టెంబర్20,ప్రభాతవార్త:** వినాయకచవితి పండుగను పురస్కరించుకోని భక్తజన సంద్రంలో ప్రశాంతంగా ముగిసిన వినాయక చవితి నిమజ్జనానికి బుదవారం భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ముందుగా కన్యకపరమేశ్వరి దేవాలయంలో వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు శిల్పా భూవనేశ్వరరెడ్డి చేపట్టారు. అక్కడి నుంచి ఊరగింపుగా వరుస క్రమంలో విగ్రహాలు పెద్దఎత్తున్న కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై నిమజ్జనానికి తరలి వెళ్లాయి. ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో వినాయక విగ్రహాలు ఊరేగింపుగా తీసుకెళ్లారు. 100మంది పోలీసులతో భందోబస్తు నిర్వహించారు. విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు 3 రోజులు పాటు కొనసాగించిన భక్తాదులు, చిన్న పిల్లలు, పెద్దలు, మహిళలు పెద్దఎత్తున్న నిమజ్జన ఘాట్‌కు చేరుకున్నారు. పట్టణంలో మొత్తం 30కి పైగా విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. వీటితో పాటు



గ్రామీణ ప్రాంతాల నుంచి వినాయక ఘాట్ వరకు విగ్రహాలను తీసుకోని వెల్లడం జరిగింది. భక్తాదులు సంస్కృతిక కార్యక్రమాలు మేళతాలల మద్యలో ఎదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఊరేగింపు కొనసాగుతునే ఉంది. శాంతిభద్రతాలను అదుపులో పెట్టి వినాయక నిమజ్జనంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆత్మకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ క్రిష్ణమూర్తి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తునే ఉన్నారు. విగ్రహాల వద్ద భక్తాదులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ వినాయక నిమజ్జన వేడుకలు ప్రముఖులు, పోలీసు సిబ్బంది, భక్తాదులు, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

- ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం - హాజరైన ఎమ్మెల్యే



**కౌతాళం, సెప్టెంబర్20, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని మండల పరిష్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అమ్రేష్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే సమక్షంలోనే విద్యుత్‌శాఖ ఏఈ, హౌసింగ్ డీఈ, ఆర్అండ్‌బీ అధికారులపై ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పలు సమస్యలపై నిలదీశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారని, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌతాళం నుంచి బాపురం చెక్‌పోస్టు వరకు, బాపురం నుంచి నదిచాగి 20 కి.మీ. వరకు రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయన్నారు. ఇంకా రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆర్అండ్‌బీ ఏఈ తెలిపారు. అలాగే కుప్పగల్ నుంచి కౌతాళం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అప్రూవల్ పంపించడం జరిగిందన్నారు. మండలంలో ఎలంటి సమస్య లేకుండా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేకు సీపీఎం పార్టీ నాయకులు మల్లయ్య పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మెళిగనూరు నది వద్ద కాలువ నిర్మించాలని, అలాగే రోడ్లు వేయాలని, మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే ఈ విషయాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

- బాపురంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని బాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు స్థానికంగానే సేవలు అందించేందుకు సచివాలయం, అలాగే రైతులకు వ్యవసాయానికి సంబంధించిన సబ్సిడీలో పనిముట్లు, ఎరువులు, విత్తనాలను అందించేందుకు రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు



**ప్యాపిలి సెప్టెంబరు20(ప్రభాతవార్త):** అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్‌లు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం ప్యాపిలిలోని ఏకలవ్య సర్కిల్‌లో టిడిపి ఆద్వర్యంలో నిరహరదీక్షలను నిర్వహించారు. దీక్షలలో టిడిపి నాయకులు గండికోట రామసుబ్బయ్య, చిన్న సుంకయ్య, పుల్లారెడ్డి, అభిలాష్‌రెడ్డి, ఎస్.కె.వలి, బసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నరేంద్రయాదవ్‌లు దీక్షలలో కూర్చున్నారు. దీక్షలకు స ంఘీభావాన్ని ప్రకటించిన అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ కక్ష్య సాధింపు చర్యలలో భాగంగానే చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశారని, టిడిపి సంక్షోభాలు కోత్తమే కాదని గుర్తు చేశారు. అప్రజా స్వామిక విధానాలను అనుసరిస్తున్న వైకాపా ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. అక్రమ కేసులు, అరెస్టులతో టిడిపిని బలహీనం చేయాలని చూస్తున్నారని, కాని జగన్‌రెడ్డి కుట్రలు, కుతంత్రాలు బలమైన టిడిపిని ఏమి చేయలేవని స్పష్టం చేశారు. గత టిడిపి ప్రభుత్వం హయంలో చేసిన హంద్రీనీవా కాలువ నుండి చెరువులకు నీటినింపే పనులకు ముఖ్యమంత్రి ప్రాంభోత్స వాలు చేయడం సిగ్గు చేటన్నారు. అభివృద్ధి చేసిన ప్రారంభోత్స వాలు చేస్తే ప్రజలు హర్షిస్తారని, టిడిపి చేసిన పనులను ప్రారంభించడం ఏమిటని నిలదీశారు. టిడిపి విజయానికి నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు టిడిపి భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలలో అప్పుల మంత్రిని నియోజకవర్గ ప్రజలు ఇంటికి సాగనంపుతారని తెలిపారు. సాయంత్రం దీక్షాపరులకు నిమ్మరసం దీక్షలను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధర్మారం గౌతంరెడ్డి, వలసల రామక్రిష్ణ, చాటకోండ శ్రీనివాసులు, ప్రజా వైద్యశాల మల్లికార్జున, రామ్మోహన్ యాదవ్, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గడ్డం ప్రసాద్‌రెడ్డి, సుదర్శన్, గడ్డం అంకిరెడ్డి, నడిగడ్డ నాగేంద్ర, రంగాపురం మల్లికార్జున, ఖాజాపీరా, ప్రిన్సిపాల్ మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో రైతు మృతి



**చాగలమర్రి, సెప్టెంబర్20,ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు శివారులోని రామాపురం పొలాల్లో విద్యుత్‌షాక్‌కు గురై ప్రతాప్(35)అనే రైతు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు,కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు ఆళ్లగడ్డ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన ప్రతాప్ అనే రైతు ముత్యాలపాడు రెవెన్యూ పొలిమేర్ల లోని తనకున్న పొలంలో మొక్కజొన్న సాగుచేస్తున్నాడు.తన పొలంలో స్టార్టర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ ఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.మృతుడికి భార్య,కుమారుడు ఉన్నారు.

## ఆయుర్వేద విశిష్ట ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**బనగానపల్లె, సెప్టెంబర్20,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం కాశయ్యతోట ఆవరణంలో సుమారు రూ.కోటి నిధులతో ప్రభుత్వ ఆయుర్వేద విశిష్ట ఆసుప్రతి భవన నిర్మాణం మరియు మౌలిక వసతుల కొరకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఆయుష్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కుమార్‌బాబు భూమి పూజా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ మేరకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి శాలువకప్పి పూలమాలలతో ఆయుర్వేద వైద్య ఆసుపత్రి సిబ్బంది సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బనగానపల్లె పట్టణ ప్రజల కళ నేడు నెరబోరబోతుందని ఎన్నో సంవత్సరాల నుండి సొంత భవనంలేక వెలవెలబోతున్న సూపర్‌స్పెషలిటీ ఆయుర్వేద ఆసుపత్రి త్వరలోనే పూర్వవైభవాన్ని సంతరించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.బనగానపల్లె చుట్టుపక్కల ప్రాంతాల్లోనే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ ఆయుర్వేద వైద్య చికిత్స అందుకోవడానికి ప్రజలు వచ్చేవారని అంతేకాకుండా ఇక్కడ పంచకర్మ చికిత్స అందుబాటులో ఉండేదని ఈ క్రమంలో భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో వసతులు లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి దీనావస్థకు చేరుకోవడం జరిగిందని అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో ఈ భవన నిర్మాణంతోపాటు మౌలిక వసతులు కల్పించడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగానే ఈ రోజు భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత,ఎంపిడివో శివరామయ్య,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,బనగానపల్లె మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ,బనగానపల్లె పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,ఈవో ఖలీల్,వార్డుమెంబర్ సురేష్,ఎంపిటిసి వెంకటసుబ్బయ్య,వైసీపీ నాయకులు అబ్దుల్ ఫైజ్,డాక్టర్ మహమ్మద్ ఉసేన్,పోచా వెంకట్రామిరెడ్డి,గాధంశెట్టి వేణుగోపాల్,సీనియర్ న్యావాది మాధవరెడ్డి,దమ్మాల వెంకటసుబ్బయ్య,అధికారులు,ఆయుర్వేద వైద్య సిబ్బంది,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా బట్టీలు ధ్వంసం



**అవుకు, సెప్టెంబర్20,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కొండమనాయునిపల్లె గ్రామ పరిసర ప్రాంతాల్లో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో దౌలత్‌ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం మూడు నాటుసారా బట్టీలను ధ్వంసం చేశామని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు పర్యవేక్షణలో బనగానపల్లె స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి దౌలత్‌ఖాన్ అధ్యక్ష తన కొండమనాయునిపల్లె గ్రామ శివార్లలో నాటుసారా బట్టీలు కలిగి ఉన్నారనే సమాచారం మేరకు దాడులుచేసి నాటుసారా బట్టీలు ధ్వంసం చేశామని తెలియజేశారు.ఇందులో నాటుసారాకు ఉపయోగిస్తున్న సామాగ్రిని ధ్వంసంచేసి 2500లీటర్ల బెల్లంఊటను పారబోసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది వెంటనాయుడు,వెంకటరమణ,పాములేటి పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో అపశృతి... యువకుడు మృతి

**వెల్దుర్తి, సెప్టెంబర్20,ప్రభాతవార్త :** మండలంలోని వెల్దుర్తి పట్టణం మినహా అన్ని గ్రామాల్లో బుధవారం గణేష్ నిమజ్జనం ఉత్సవాలు మేళతాళాలు,గణపతి బప్పా మోరియా అంటూ భక్తుల నినాదాలతో,యువత చిందుల నడుమ వైభవంగా ముగిసాయి.

మండలంలోని క్రిష్ణాపురం గ్రామంలో నిర్వహించిన గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది.గ్రామస్తులంతా గణనాథులను ఊరేగింపుగా గ్రామంలోని కుంట వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.ఆ సమయంలో యువకులు నీటిలో దిగి గణనాథులు నిమజ్జనం చేస్తుండగా ప్రమాదవశాత్తు యు.రాజు(21) అనే యువకుడు నీటిలో మునిగిపోగా గమనించిన మరికొందరు అతన్ని బయటకు తీసి వైద్యసేవలకై ఆటోలో తరలిస్తుండగా మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.దీంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

## రూ.1.15కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, సెప్టెంబర్20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో రూ.1.15కోట్లతో నూతనంగా నిర్మించిన జలజీవన్ మిషన్ పథకం,గ్రామ సచివాలయం,వైఎస్సార్ హెల్త్ క్లినిక్,రైతు భరోసా కేంద్రాలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ యంత్రసేవ పథకం ద్వారా 40శాతం సబ్సిడీతో ట్రాక్టర్ మరియు యంత్ర పరికరాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా రైతు సంఘం గ్రూపు సభ్యులకు బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధిని కూడా సమానంగా గ్రామాల్లో చేయడం జరుగుతుందని అందులో భాగంగానే నేడు రామతీర్థం గ్రామంలో రూ.1.15కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.అదే విధంగా నాడు-నేడు పథకం ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు రూ.1.70కోట్లతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు రూ.35లక్షలతో నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలను ఆధునీకరించడం జరిగిందని తెలిపారు.అలాగే గ్రామంలో 5027మంది లబ్దిదారులకు వైసీపీ ప్రభుత్వ సంక్షేమ ఫలాల ద్వారా రూ.13,44,77000ల లబ్ది పొందడం జరిగిందని ఆయన తెలిపారు.బనగానపల్లె నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు సమానంగా జరుగుతున్నాయని తెలిపారు.అలాగే కరోనా కష్టకాలం కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందని తెలిపారు.అలాగే కష్టపడే వ్యక్తిని, సహాయపడే వ్యక్తిని ఎప్పటిక మరిచిపోకూడదని రానున్న 2024 ఎన్నికలు వైసీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి,జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి,జిల్లా మాజీ వైసీపీ రైతు సంఘం అధ్యక్షులు మంగవరపు శివరామిరెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి,ఎంపిపి మానసవీణ,వైస్ ఎంపిపి మంగవరపు లక్ష్మిదేవి, ఎంపిడివో శివరామయ్య,పంచాయతీరాజ్ డివిజినల్ ఇంజనీర్ నాగశ్రీనివాసులు,రామతీర్థం గ్రామ సర్పంచ్ సురేష్ నాయుడు,తిమ్మరాజు, ఇమాం,ఖాసీం,మాజీ కో ఆప్షన్‌మెంబర్ బషీర్ అహమ్మద్,తిమ్మాపురం గ్రామ వైసీపీ నాయకుడు అల్లె సురేష్ కుమార్‌రెడ్డి,జిల్లెల్ల శంకర్‌రెడ్డి, చెరువుపల్లె గ్రామ వైసీపీ నాయకుడ పుల్లయ్య,నందివర్గం వైసీపీ నాయకుల మెటికెల నారాయణ,గొల్ల శ్రీనివాసులు,గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ; ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



**ఆదోనిటౌన్, సెప్టెంబర్20, ప్రభాతవార్త ;** క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లో ఎస్‌జీఎఫ్ క్రీడలు అండర్-14, అండర్-17 కేటగిరిలలో బాలికలకు త్రోబాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో సత్తా చాటి ఆదోని నియోజకవర్గానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. జిల్లాస్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి ఆదోని నియోజకవర్గం పేరు నిలబెట్టాలన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత, ఆదోని ఎంఈఓ శివరాములు, మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం మల్లికార్జున, నెమ్రూ మెమోరియల్ హైస్కూల్ హెచ్ఎం అలీంసిద్దికీ, కోసిగి బాలుర హైస్కూల్ హెచ్ఎం ఖలీల్‌అహ్మద్, ఆదోని నియోజకవర్గ ఎస్‌జీఎఫ్ క్రీడల కో-ఆర్డినేటర్ నరసయ్య, ఆదోని మండల ఎస్‌జీఎఫ్ క్రీడల ఇన్‌చార్జి రామన్న, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగన్ ఓ అవినీతి సామ్రాట్- మాండ్ర



**నందికొట్కూరు,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఓ అవినీతి సామ్రాట్ అని, అతనికి దోచుకోవడమే తప్ప అభివృద్ధి అంటే తెలియదని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి విమర్శించారు. బుధవారం పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేశారని నిరసిస్తూ ఎనిమిదవ రోజు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని మాండ్ర సంధర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఒక్కసారి అంటు వచ్చి జగన్ రాష్ట్రాభివృద్దిని 30ఏళ్ళ వెనక్కి నెట్టారని, లిక్కర్, మైనింగ్, ఇసుక, జే టాక్స్ దందా ద్వారా వేల కోట్లు జగన్ దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రాజెక్టుల సంధర్శనకు వచ్చిన చంద్రబాబుకు ప్రజు నీరాజనం పట్టడం అలాగే లోకేష్‌బాబు చేపట్టి యువగళనం యాత్రకు ప్రజలు, యువత చూపుతున్న ఆదరణను చూచి జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఓటమి తప్పదని భయపడి స్కిల్ స్కాంలో ఎలాంటి అవకతవకలు లేకున్న రాజకీయ సుధీర్ఘఅనుభవం ఉన్న చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని దీనికి 2024 ఎన్నికల్లో జగన్ మూల్యం చెల్లించక తప్పదని అత్యధిక మెజార్టీ 2024లో చంద్రబాబు అధికారం చేపట్టడం ఖాయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, జయసూర్య, గిరీశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నారపురెడ్డి, రైతు నాయకులు రాముడు, గోవిందు, ఖలీల్లాబేగ్, జయాకర్, నాగరాజు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యాక్షులు మద్దిలేటి, అనిల్, కృష్ణ పాల్గొన్నారు.

## నిఫా వైరస్‌ను ఎదుర్కొవడానికి ముందస్తు జాగ్రత్తలు



**కర్నూలు అర్బన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నిఫా వైరస్‌ను ఎదుర్కొవడానికి అనుసరించాల్సిన ప్రొటోకాల్‌ను వైద్యసిబ్బందితో మాక్ డ్రిల్ ద్వారా ప్రారంభించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకట రంగారెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో నమోదైన నిఫా కేసు దృష్ట్యా అసుపత్రిలోని నిఫా వైరస్‌ను ఎదుర్కొండానికి ముంద జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని ఐడి బ్లాక్‌లో నిఫా వైరస్‌కి సంబంధించిన బ్లాక్ కేటాయించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎలాంటి నిఫా వైరస్ కేసు నమోదు కాలేదని తెఇయజేశారు. ఆసుపత్రిలోని నిఫావైరస్‌పై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యసిబ్బందికి అదేశాలు జారీచేశారు. పల్మోనాలజీ, కార్డియాలజి, న్యూరాలజి, అనస్థిషియా, జనరల్ మెడిసిన్, మైక్రోబయాలజి ప్యాక్టలీలతో కూడిన రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు రెడీ చేసినట్లు తెలిపారు. సూపర్ స్పెషలిస్టులు అనిష్థిషియా, ఎమర్జెన్సీ మెడిసన్ నుండి (కార్డియాలజి, న్యూరాలజి) ప్యాకల్టీ వైద్యులు అందుబాటులో ఉండేలా అదేశాలు జారీచేశారు. పిపిఈ కిట్‌లకు సంబంధించి తగినంత స్టాక్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సిపిఎపి మరియు బిపిఎపి మెషిన్ల కోసం ఎన్ఐవి మాస్క్ అందుబాటులో ఉండేలా సర్జికల్ స్టోర్ సిబ్బందికి అదేశాలు జారీచేశారు. యాంటీవైరల్ డ్రగ్స్ రిబావిరిన్ మరియు ఫ్లావిపావిర్ మరియు అత్యవసర ఔషదాలు అందుబాటులో ఉండేలా సర్జికల్ అండ్ మెడికల్‌స్టోర్‌లకు అదేశాలు జారీచేశారు. అసుపత్రిలోని అక్సిజన్ మారియు అక్సిజన్ పోర్టు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యసిబ్బందిని అదేశించారు. ఈకార్యక్రమానికి అసుపత్రి సిఎస్ఆర్ఎంఒ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఒ డా.హేమనళిని, ఆర్ఎంఒ డా.వెంకటరమణ, హాస్పటల్ అడ్మిస్ట్రేటర్స్ డా.శివబాల నగంజన్, డా.కిరణ్‌కుమార్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4

## చంద్రబాబు అరెస్టుపై ఉవ్వేత్తున ఎగసిన ఉద్యమం



**నంద్యాల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అ క్రమ అరెస్టు నిరసిస్తు నంద్యాల నియోజకవర్గంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా దూదేకుల సంఘం అధ్వర్యంలో 8వ రోజు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల నియోజకవర్గ ఇంచార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి అధ్వర్యంలో ఈనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి.పట్టణంలో నిరాహారదీక్షలకు అపూర్వ స్పందన లభిస్తోంది. దూదేకుల ఫెడరేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా.బాబన్, గోస్పాడు మాజీ ఎంపిటిసి దూదేకుల ఉశేన్, కౌన్సిలర్ జైనాబి, మాజీ కౌన్సిలర్ దస్తగిరిల అధ్వర్యంలో ఈరిలేనిరాహారదీక్షల్లో పాల్గొన్నారు. అక్రమ అరెస్టును నిరసిస్తు పోస్టుకార్డుల ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు. రోడ్లపై ప్రయాణం చేసేవారు కూడ పోస్టుకార్డులను తీసుకొని వాటిపై సంతకం పెట్టి పోస్టుచేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. జగన్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కొన్ని లక్షల మంది విద్యార్థులు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉద్యోగాలు సంపాదించి వారి జీవితాల్లో నిలదొక్కుకుంటే ఈ సైకో జగన్‌కు కనబడడం లేదా అ ంటూ దూదేకుల సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబును కక్షపూరితంగా, రాజకీయంగా ఎదుర్కొలేక దొడ్డదారిన అర్ధరాత్రిపూట అరెస్టుచేశారని విమర్శించారు. సాయంత్రం అనంతరం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.